న్యాయమూర్తి?

డాక్టరు పెందుర్తి మాస్టర్జీ

"ఎవరు కావాలి?" గేటు దగ్గర గుర్ఖా అడిగాడు.

గేటు దగ్గర ఆగిపోయిన అతను అంతా కలయజూసి "జడ్జి జగన్నాథం కావాలి" అన్నాడు. పెరిగిన జుత్తు, గడ్డం, కళావిహీనమయిన ముఖం మట్టి కొట్టుకుపోయిన బట్టలు.

"ఆయనతో నీకేం పని?" గుర్ఖా ప్రశ్న.

ఆ సంభాషణ విని లాన్‌లో వున్న జడ్జి జగన్నాథం చేతి కర్ర వూపుకుంటూ వచ్చాడు. వయసు నలభైఅయిదు వుంటాయి. నిండుగా, భారీగా వుండే ఆకారం, గంభీర మయిన కంఠస్వరం, చెవి పై భాగంలో నెరిసిన జుత్తు, కళ్ళకు గోల్డ్ ఫ్రేమ్ అద్దాలున్నాయి.

వస్తూనే గేటు దగ్గర మనిషిని నిశితంగా చూశాడు. "పరమేశం" అస్పష్టంగా అన్నాడు. "ఓ! ఇంకా గుర్తున్నానన్నమాట."

"లోపలికి రా."

"రాను. రాలేను. నేను జైలునుండి వచ్చాను. నిన్ను చూసి పోదామని యిలా వచ్చాను. క్షేమమా?" హేళనగా అన్నాడు.

"లోపలికి రా పరమేశం."

"ఒకటి గుర్తుంచుకో జడ్జి జగన్నాథం. నా భార్యను నా చేతులతో చంపాను కాబట్టి జైలుకు వెళ్ళాను. కాని ఏ తప్పు చేసిందని నా చెల్లెల్ని వదిలి మరొకమ్మాయిని పెళ్ళి జేసుకున్నావు. నీ హోదాకు తగింది కాకపోయినంత మాత్రాన దాన్ని దూరం చేసుకుంటావా?"

"జరిగింది నీకు తెలీదు."

"అవసరంలేదు. ఏం జరిగినా, ఎలా జరిగినా నీ తప్పు కప్పిపుచ్చుకోనటానికి ఒక కథ సృష్టిస్తావ్. యీ పన్నెండేళ్ళు నీవు హాయిగా నిద్రపోయి వుంటావ్. కాని ఇప్పుడు నిద్రపోనివ్వను. నీ అంతం చూస్తాను. నీ కథ ముగింపు నా వల్లే జరగాలి."

"పరమేశం."

అతను ఆగలేదు. గబ గబ వెళ్ళిపోయాడు.

జడ్జి జగన్నాథానికి ఏం చెయ్యాలో అర్థం కాలేదు.

2

"ఏమ్మా పార్టీ అప్పుడే అయిపోయిందా?" జడ్జి జగన్నాథ్‌ప్రసాద్ అడిగాడు.

మాలిని విసురుగా సోఫాలో కూర్చుంది. "లేదు డాడీ.

చాలా చిరాకు వేసింది. మీరు రానన్నారు కాబట్టి మీ బలవంతంమీద వెళ్ళాను."

"ఎవరూ వెళ్ళకపోతే నొచ్చుకుంటాడని."

"డాడీ. పార్టీలో ఎవరో స్త్రీ మిమ్మల్ని అడిగింది."

"ఎవరమ్మా? ఎలా వుంది?"

"నలభై ఏళ్ళ వయసు వుంటుంది. నా గురించి నా ఫ్రెండ్ చంద్రం గురించి కూడా చెప్పింది." జడ్జి సిగర్ వెలిగించి అదోలా నవ్వాడు. "ఆమె ఎవరో చూసిన నీకే తెలియకపోతే నాకెలా తెలుస్తుందమ్మా. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌వి ఎలాగో ఒకలా పేరు చెప్పించాలి."

"అది కోర్టులో. నిజ జీవితంలో కాదు."

అంతలో కారాగిన శబ్దం అయింది. గబగబ వచ్చాడు జగన్. కోపంగా మాలినివైపు చూశాడు. "అలా పార్టీ మధ్యలో నుండి వస్తే ఏమనుకుంటారు?"

"ఎవరు?"

"వాళ్ళు. కనీసం మాటయినా చెప్పకుండా రావడం నాకేం బాగోలేదు మాలిని" సోఫాలో కూర్చున్నాడు.

"నాకు బాగుంది."

"రేపు పెళ్ళి అయినా అలాగే వస్తావా?"

"అసలు పార్టీలకే రాను."

"మాలిని" కోపంగా అన్నాడు. "కాబోయే భర్తను. భర్త యిష్ట ప్రకారం నడచుకోవడం భారతీయ స్త్రీ ధర్మం."

"కాబోయే భర్త. ఎవరు?"

అప్పటివరకు రామాయణం చదివిన మాధవి వస్తూనే అంది. "ఎవరేమిటమ్మా? జగన్."

మాధవి జగన్ అక్క, మాలిని తల్లి.

"అమ్మా, యీ జన్మలో జరగని పని."

"అంటే?"

"నేను ఇన్‌స్పెక్టర్ చంద్రాన్ని పెళ్ళి చేసుకోబోతున్నాను."

"మాలిని" దాదాపు అరిచాడు.

"నేను పబ్లిక్ ప్రాసిక్యూటర్ని నా జీవితంలో నా భర్త ఎలా వుండాలో నాకే తెలుసు. నీ అభిప్రాయం మార్చుకోవడం మంచిది."

మాధవి అంటుకుంది. "అది కాదమ్మా చిన్నప్పటి నుండి..."

"కలిసి ఆడుకున్నాం, పాడుకున్నాం. అంతమాత్రాన భార్యను కావాలని లేదు. నన్ను క్షమించమ్మా" అంటూ వెళ్ళిపోయింది.

"మీ అభిప్రాయం అంతేనా మామయ్యా," కోపంగా అడిగాడు జగన్. జగన్నాథ్ ప్రసాద్ నీళ్ళు నములుతూ "మైనారిటీ దాటిపోయిన పిల్ల కదా!" అన్నాడు.

"మీరూ అలాగే అనండి. మీరు అలా అలుసు ఇవ్వబట్టే అది నెత్తికెక్కి కూర్చుంది."

"నువ్వుండవే అక్క. వాడు ఇన్‌స్పెక్టరయినా, యమ కింకరుడయినా నన్ను కాదని ఎలా చేసుకుంటుందో చూస్తాను." విస విస వెళ్ళిపోయాడు జగన్. అయోమయంగా చూసింది మాధవి.

మాధవి మెల్లగా జగన్నాథంగారి ప్రక్కన కూర్చుంది.

"ఏమండి?" అంది.

మాధవి మనసు జగన్నాధానికి తెలుసు. "ఏమిటిది?" సిగర్ పొగ వదిలాడు నవ్వుతూ.

"వాడి మాటలు పట్టించుకోకండి. అమ్మ నాన్న లేని వాడు. తమ్ముడివైపు ఆ మాత్రం మాట వేయకపోతే బావుంటుందా? అమ్మాయి ఇష్టపూర్తిగా చంద్రానికే ఇచ్చి పెళ్ళి చేద్దాం" అనునయంగా అంది.

"అందుకే నిన్ను దేవత అన్నాను," అంటూ కౌగలించుకోబోయాడు. "సరే లెండి ఎవరయినా చూస్తారు" గభాలున లేచింది మాధవి.

3

రెండంతస్తుల మేడముందు కారాపాడు జగన్నాథం. చుట్టూ ప్రహరి, లోపల బోగన్ విలియ, క్రోటన్ చెట్లు అందంగా వున్నాయి. తోటమాలి చెట్లను కత్తిరిస్తున్నాడు.

"రఘుపతి వున్నాడా?" జడ్జి జగన్నాథం ప్రశ్నించాడు.

"వున్నారండి" వినయంగా చెప్పాడు తోటమాలి కేశవులు.

జగన్నాథం కర్రవూపుకుంటూ లోపలకు నడుస్తుంటే లాన్ లో వున్న రఘుపతి పిలిచాడు. "యిక్కడున్నావా? ఏమిటి అంత అర్జంటుగా కబురు పంపావ్?" ఎదురుగా కూర్చుంటూ అన్నాడు.

"ప్రతినెల దేవేంద్రనాథ్ కి యాభైవేలు కడుతున్నాను గదా. నీకు తెలిసే వుంటుంది," రఘుపతి అన్నాడు.

"అవును."

"రేపే కట్టవలసిన ఆఖరురోజు. రాత్రి నాకు బి. పి.

చాలా ఎక్కువయింది. కదల్లేని పరిస్థితిలో వున్నాను. శ్రమ అనుకోక మిత్రుడుగా చిన్న సహాయం చెయ్యాలి.''

''చెప్పవయ్యా ఏమిటి సస్పెన్స్?''

''ఏంలేదు. నా బదులు ఆ డబ్బు తీసుకొని నువ్వెళ్ళి కట్టిరావాలి'' అనునయంగా అన్నాడు.

జగన్నాథం నవ్వాడు ''యీమాత్రానికేనా? ఆడబ్బు యిలా యివ్వు నేను కట్టేసి వస్తాను.''

రఘుపతి ''థాంక్స్'' అంటూ మెల్లగా లేచి లోపల నుండి బాక్స్ తెచ్చి అందించాడు. ''యాభైవేలు కాగితం మాత్రం తీసుకో.''

కారు స్టార్ట్ చెయ్యబోతూ జగన్నాథం అన్నాడు. ''నీ దగ్గర యాభైవేలు తీసుకున్నట్లు కాగితం యివ్వద్దు.''

''భలేవాడివయ్యా నీమీద ఆ మాత్రం నమ్మకం లేక పోతే నిన్నే ఎందుకు రమ్మంటాను'' నవ్వాడు రఘుపతి.

జగన్నాథం కారులో బయలుదేరాడు.

మధ్యాహ్నం రెండుగంటలయింది. వేసవికాలం కావటం చేత రోడ్లమీద రద్దీలేదు. కారు వేగంగా మలుపు తిరుగు తూంది. తారురోడ్డుమీద పాములా జారిపోతుంది.

ఎదురుగా దూరంగా ఒక ఆకారం రోడ్డుమీద మధ్యగా నిలబడివుంది. సడన్ బ్రేక్ వేశాడు. కారు ఆగి పోయింది.

''పరమేశం'' అప్రయత్నంగా అన్నాడు.

పరమేశం నవ్వాడు ''ఎక్కడనుండి?''

''నాతోరా పరమేశం నీతో ఒక విషయం మాట్లా డాలి.''

''నీతోనా? భలేవాడివి న్యాయమూర్తి. చంపి పార

వేస అసలు హత్యే జరగలేదని తీర్పు యివ్వగలవు. సారీ వెళ్ళిరా."

"అదికాదు పరమేశం."

"ప్రస్తుతం పరామర్శించాలని పిలిచాను. వెళ్ళిరా" నవ్వుతూ వెళ్ళిపోయాడు పరమేశం. జగన్నాథం ఏదో మాట్లాడాలని అనుకున్నాడు. ఆ అవకాశం పరమేశం యివ్వలేదు.

4

కారు యింటిముందు ఆపి, కారుదిగి డోర్ వేసి వెనుక సీట్లో పెట్టిన బాగ్ చూశాడు. మతిపోయినట్లయింది. ఆ సీట్లో తను పెట్టిన యాభైవేల బ్రీఫ్ కేసు లేదు. డోర్ తెరిచి ఆతృతగా వెతికాడు. గుండెల్ని ఎవరో పట్టేసినట్లనిపించింది.

"ఏమిటండీ?" మాధవి వచ్చింది.

అప్పటికే ముఖంనిండా చెమటలు పోశాయి. "యాభై వేలు మాధవి, యాభైవేలు" కంగారుగా వణికిపోతున్నాడు.

"ఏభైవేలా? ఏమిటండి?" విస్తుపోయింది.

"బ్రీఫ్ కేసులో పెట్టి యీ వెనుక సీట్లో పెట్టాను. యాభైవేలు ఎవరో కొట్టేశారు మాధవి" గొంతు జీర పోయింది. "రేపే ఆఖరురోజు ఆ డబ్బు కోర్టులో కట్టాలి. ఎలా?"

"ఎవరి డబ్బండి? ఎందుకు కట్టాలి?" మాధవి బాధ ఏడుపుగా మారుతూంది.

జరిగింది చెప్పాడు జగన్నాథం.

"దారిలో ఎక్కడయినా కారాపారా?"

"లేదు. ఆ౯ పరమేశం కనిపించాడు."

"అయితే పరమేశం మీతో మాట్లాడుతూవుండగా ఎవరో వెనుకనుండి డబ్బుకొట్టేసివుంటారు. రేపటిలోగా యాభైవేలు ఎక్కడ తేగలం. నా నగలమ్మివేయండి."

"లాభంలేదు మాధవి. నగలన్నీ అమ్మినా యిరవైవేలు. కంటె ఎక్కువరావు." ముఖంనిండా చెమటలుపోశాయి. ఆరాటం, ఆతృత, భయం బాధిస్తుంది. "ఇప్పుడేం చేస్తారు?"

"చస్తాను."

"ఏమిటండి ఆ మాటలు?"

"నీకు తెలీదు మాధవి, రఘుపతి ఎంత నమ్మకంగా అన్నాడో తెలుసా? యిన్నాళ్ళు న్యాయమూర్తి జగన్నాధం అంటే నీతికోసం ప్రాణాలు యివ్వటాని కయినా సిద్ధపడ్డ మనిషి. ఈ నాడు అదంతా ఏమయిపోతుంది?"

"పోలీసు రిపోర్టు యివ్వండి."

"వద్దు మాధవి. దానివల్ల డబ్బు తిరిగి వస్తోందో లేదో గాని, పరువుపోతుంది."

"మరిప్పుడేం చేస్తారండి?"

"అదే తెలియటం లేదు. పోనీ మా అన్నయ్య దగ్గరకు వెళ్ళివస్తాను. ఒక పాతిక వేలయినా యివ్వమంటాను."

"కూతురు పెళ్ళిచేసి ఆయన యిబ్బందుల్లో వున్నాడు గదా! ఏమంటారో" బాధగా అంది మాధవి.

"మన ప్రయత్నం మనం చెయ్యాలి గదా!"

5

రిలాక్స్‌గా కూర్చున్న అనసూయ దగ్గరకు జోగులమ్మొచ్చింది. "అమ్మా మీకోసం ఎవరో వచ్చారు?"

అనసూయకు చిరాకువేసింది "ఎవరే" అంది.

"ఎవరో చెపితే మీ ముఖం మారిపోతుంది."

"అయితే చెప్పొద్దు జగన్నాథంగారు" అని చివాలున లేచింది. జోగులమ్మ నవ్వి వెళ్ళిపోయింది.

డ్రాయింగ్ రూము కర్టెన్ తొలగించి లోపలకు వచ్చాడు జగన్నాథం. "ఎన్నిరోజుల కొచ్చారు? నన్ను మరచిపోయారా?" బాధగా అంది.

"లేదు అను. యీమధ్య తీరిక లేదు."

"పోనివ్వండి యీ రోజయినా వచ్చారు. అదే పదివేలు" లోపలకు నడవబోయింది. "అను, ఒక మాట అడుగుతాను."

"అడగండి అక్కడే వుండి అడగాలా?"

"లేదు" అంటూ పడకగదిలోనికి నడిచాడు.

"కూర్చోండి కాఫీ తెస్తాను."

జగన్నాథం చెయ్యి పట్టుకున్నాడు "వద్దు అను. నా మనసు బాగుండలేదు."

అనసూయ విస్తుపోయింది.

"యింత కాలంలో యీ మాట ఎప్పుడూ వినలేదు."

"అవును. యీ వేళ నా పరువు ప్రతిష్టకు భంగం కలగబోతుంది" గంభీరంగా అన్నాడు.

"నాకు తెలుసండి. యీ డాన్సర్ అనసూయతో మీ సంబంధం ఎప్పుడో ఒకప్పుడు బయటపడుతుంది. మీ పరువు పోతుంది."

"అదేంకాదు అనసూయ. ఎవరేమన్నా, ఎన్నన్నా నీవు నా ప్రియురాలివే. నిన్ను కాదనలేను, దూరం కాలేను. యీ రోజు సమస్య అదికాదు. చాలా క్లిష్ట సమస్య. నాకు

యాభై వేలు కావాలి.''

''యాభైవేల రూపాయలా?''

''అవును. యీ రోజు అవసరం అలాంటిది.''

''నాట్యం నేర్పించి బ్రతికే నాకు యాభైవేలు ఎలా వస్తాయండి. నా దగ్గర అంత డబ్బు ఎక్కడుంది? ఒక అవసరం కోరకు మూడువేలుంచాను. కావలిస్తే తీసుకు వెళ్ళండి.''

''మూడు, యాభైవేలలో ఎంత. పోనీలే అనసూయ నా ప్రయత్నం నేను చేస్తాను.'' దగ్గరకు తీసుకున్నాడు.

''ఏమండి మీకు అవసరమయిన సహాయపడలేని దుర దృష్ట వంతురాల్ని. మీ డబ్బు తీసుకోవడమే గాని—'' ఆమె కళ్ళలో నీరు నిండాయి.

''నో నో అదేం కాదు. ఒక జడ్జి హోదాలో యాభై వేలు కూడబెట్టలేని నేను, అనాథవయిన నీ దగ్గర ఎలా వుంటాయి. బాధపడకు అను''.

''మరి ఎలా సంపాదిస్తారు.''

''భగవంతుడున్నాడు. నా ప్రయత్నం నేను చేస్తాను'' అనసూయ కళ్ళు తుడిచాడు.

6

డైనింగ్ టేబులుదగ్గర మాలినికోసం జగన్, మాధవి ఎదురుచూశారు. మేడమీదనుండి గబ గబ క్రిందికి వచ్చింది. అప్పటి వరకు మాలిని ఏం చేస్తుందా అనుకుంది మాధవి.

మాలిని ఎవరితో మాట్లాడకుండా భోజనం ముగించింది. మాలిని మౌనానికి కారణం తెలియని మాధవి అడగాలను కుంది.

జగన్ భోజనం ముగించి ముందుగా లేచి వెళ్ళి పోయాడు.

"డాడీ భోజనానికి రాలేదా?" మాలిని అడిగింది.

"కోర్టునుండి రావటంతో డాడి ఏడి అని అడిగేదానివి భోజనం ముగించాక డాడి జ్ఞాపకం వచ్చాడన్నమాట." మాధవి నిష్ఠురంగా అంది. మాలిని విసురుగా చూసింది.

"మా డాడి దేవుడని ఇన్నాళ్ళు అనుకున్నాను" ఆ స్వరం కఠినంగా వుంది.

"అంటే ఇప్పుడు దుర్మార్గుడనుకున్నా వన్న మాట."

"మమ్మీ" అంది మాలిని. "నీ దృష్టిలో మీ డాడి దుర్మార్గుడయినా నాకు మాత్రం దేవుడు" స్పష్టంగా అంది మాధవి.

"అయితే సరి" మాలిని గబగబ బెడ్ రూంలోనికి వెళ్ళి పోయింది. మాధవి కొన్ని నిముషాల తర్వాత మాలిని గది లోనికి వెళ్ళింది.

"యింతకీ విషయం చెప్పలేదు" మాధవి అంటూనే వెంబడించింది.

"చెపితే నీ గుండెలు పగిలిపోతాయమ్మా."

"నా గుండె నీ అంత కఠినమయింది కాదు పగల టానికి."

"పరమేశం నీకు తెలుసా?" సూటిగా అడిగింది.

మాధవి నవ్వింది. "అయితే అనసూయ గురించికూడా తెలిసివుండాలి."

చటుక్కున చూసింది మాలిని "అనసూయ నీకు తెలుసా?"

"తెలును."

"అనసూయకు మా నాన్నకు సంబంధం వుందనికూడా

తెలుసా?'' కటువుగా అంది.

''జీవితంలో ఓడిపోయిన ఆడది అనసూయ. జీవితంలో తప్పటడుగు వేసిన యువతి ఆమె. ఆనాటి యువతి విషయంలో మీ నాన్న తన ప్రేమను చంపుకోలేక పోయాడు.''

''అంటే ఆయన వుంపుడుగత్తెని సమర్థిస్తున్నావా?''

''భార్యగా నన్ను ఆరాధించే పవిత్రమూర్తి ఆయన. ఆమెకు దగ్గరయినంతమాత్రాన నన్ను దూరం చేసుకోడు. ఆ నమ్మకం నాకుంది. సాటి స్త్రీ జీవితం గురించి—''

''జాలిపడి నీ భర్తను దూరం చేసుకుంటావా?''

''ఆయన తొలిప్రేమ కథకు నేను అడ్డం అయినా అనుభవాల విషయంలో అడ్డం కాకూడదు. నేను కాని స్తే ఆయన నాకు యింకా దూరమయ్యే అవకాశంవుంది'' మాధవి అంటూంటే మాలిని మరీ రెచ్చిపోయింది.

''పెళ్ళికి ఎదిగిన కూతుర్ని నేనుండగా, ఒక జడ్జి హోదాలోవున్న నా తండ్రి యిలా చేయటం నేను సహించను.''

''ఏం చేస్తావ్?''

''నిలదీసి అడుగుతాను.''

''అప్పుడు ఓడిపోయేది నువ్వే మాలిని. ఏ స్త్రీ అయినా మగవాడ్ని శాసించి దారికి తేలేదు. అనునయంగా దారికి తీసుకురావటం అలవరచుకోవాలి. నా భర్త హృదయం నాకు తెలుసు. నీవు తండ్రిగా ఆయన్ని చూశావ్, కాని నేను భర్తగా చూశాను'' అంటూ వెళ్ళి పోయింది మాధవి.

మాలిని మ్రాన్పడిపోయింది.

7

సర్కార్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరుతూవుండగా ఆత్రుతగా ఒకమ్మాయి కంపార్టుమెంట్‌లో ప్రవేశించింది.

ఆ పెట్టెలో జగన్నాథం ఒక్కడే కూర్చున్నాడు. చెదిరిన తల, లోతుకుపోయిన కళ్ళు, నీరసంగా ఆమెవైపు చూసి తల తిప్పుకున్నాడు. ఆమె అతని ఎదురుగా కూర్చుంది.

ఆ కంపార్టుమెంటులో ఆ యిద్దరే ప్రయాణీకులు.

ఆమె వయస్సు పాతికపైన వుంటాయి, చేతికి గాజులు, రెండవ చేతిలో వాచీవుంది. ముఖాన బొట్టు. మెడలో మంగళసూత్రం వున్నట్టులేదు.

“ఎక్కడవరకు వెళతారు?”

“మద్రాసు” ముక్తసరిగా అన్నాడు.

“నేను మద్రాసేలెండి. మా వారు మద్రాసులో పని చేస్తున్నారు.”

జగన్నాథం ఆమె మెడవైపు చూశాడు. మాంగల్యం లేకపోవటం ఒకరకమయిన ఫేషను అనుకున్నాడు.

“మిమ్మల్నెక్కడో చూసినట్లుంది.”

అతను మాట్లాడలేదు.

“మీరేం చేస్తుంటారు?” మళ్ళీ అడిగింది.

“జడ్డి జగన్నాథం నా పేరు!” గంభీరంగా అన్నాడు. ఆమె ముఖం రంగులు మారి మౌనంగా కూర్చుంది.

జడ్జి జగన్నాథం డబ్బు గురించే ఆలోచిస్తున్నాడు.

ఆమె వారపత్రిక తీసి చదువుతుంది.

రైలు సాగిపోతుంది.

“గౌరవనీయులతో ప్రయాణంచేయుటకన్న తప్పు లేదు.”

జగన్నాథం చూశాడు.

"మీరు జడ్జియే యిక్కడకూడా జడ్జిమెంట్ యిస్తున్నట్లువుంటే ఎలా చెప్పండి?"

"చూడమ్మాయ్ నా మనసేం బాగోలేదు. నీకు యిష్టం లేకపోతే మరొక కంపార్టుమెంట్ మారు, లేదా నేను మారిపోతాను."

"అంత శ్రమ ఎందుకులెండి" మూతి ముడుచుకుంది.

జగన్నాథం సిగర్ వెలిగించాడు. ఆమె అదోలా చూసింది.

"నీకు అభ్యంతరమా?" అడిగాడు.

"లేదు. నేను సిగరెట్టు వెలిగిస్తే మీకు అభ్యంతరమా?" అందామె. వులిక్కిపడ్డాడు. ఆమె, అతని ప్రమేయం లేకుండా వేలెట్ లోనుండి సిగరెట్ తీసి వెలిగించింది.

జడ్జి జగన్నాథానికి బోలెడంత చిరాకేసింది.

మనసు బాగోలేనప్పుడు యిలాంటి జంతువులు ఎక్కువగా తగులుతూవుంటాయి అనుకున్నాడు. సిగర్ పారేసి మంచినీళ్ళు త్రాగి కళ్ళుమూసుకున్నాడు.

క్రమంగా నిద్రపట్టేసింది. నిద్రలో డబ్బుగురించి కల' ఆ కలలోనే పెదవులు వణుకుతున్నాయి.

అన్నయ్య డబ్బు లేదనటం, తను తిరిగి రావటం' యీ రెండే వేల సమస్య.

8

గబాలున కళ్ళు విప్పాడు. మద్రాసు సెంట్రల్ స్టేషన్.

రైలు ప్లాట్ ఫారంపైన ఆగి రెండు నిమిషాలయివుంటుంది. ఎదురుగా ఆఅమ్మాయి లేదు. బాక్స్ తీసుకున్నాడు.

బరువుగా వుంది.

విస్తుపోయాడు. ఆ బ్రీఫ్ కేసు తనది కాదు ఆ అమ్మాయి దయివుంటుంది. బ్రీఫ్ కేసు మార్చి వేసింది.

ఎవరో దొంగలరాణి బాక్సు కాజేసింది. తన బాక్సులో ఏమున్నాయి గనుక, చిరాగ్గా దిగి స్టేషనంతా కలయ చూశాడు. ఆ అమ్మాయి జాడ లేదు. స్టేషన్ బయటకు వచ్చాడు.

"సార్ టాక్సి...టాక్సి" అంటూనే టాక్సివాడు చేతిలోని బ్రీఫ్ కేసు అందుకున్నాడు. జగన్నాథం ఎక్కి కూర్చున్నాడు.

పది నిమిషాల్లో యిల్లు చేరింది.

బ్రీఫ్ కేసు తీసుకొని లోపలకి నడిచాడు.

"ఏమయిందండి?" మాధవి అడిగింది. "ఏం కాలేదు. మన నుదుటిరాత బాగోలేదు. తమాషా చూడు యీ బ్రీఫ్ కేసు మారిపోయింది. నా కేసులో వేలున్నాయని ఒకమ్మాయి నా కేసు తీసుకుపోయింది."

"అయ్యో డబ్బుంటే కొంప మునిగేది. తెరవండి."

"మంచి చీరలేమయినా వున్నాయనా?"

"భలేవారండి" అంటూ హామర్ తెచ్చింది. "ఏముండి దానికి కట్టినదారం తెగివుంది."

"కేసు మార్చినప్పుడు తెగివుంటుంది" అంటుండగానే క్లిప్ మీద చిన్నదెబ్బ కొట్టింది. క్లిప్ వూడి పడిపోయింది. పెట్టె తెరిచింది.

ఇద్దరు స్టన్ అయిపోయారు.

వరుసగా పేర్చిన డబ్బు కట్టలు. "ఏమిటండి యిదీ?"

"యింత డబ్బు ఆ అమ్మాయి ఎందుకు వదిలింది?"

ఇద్దరికి మతులు పోయాయి. ఏం చెయ్యాలో తోచ లేదు. "యిప్పుడేం చేద్దాం?"

"ఆ యాభైవేలు కట్టేయండి."

"వద్దు మాధవి. పాపం, ఆ అమ్మాయెవరో?"

"ఆ అమ్మాయి ఆచూకి తెలిస్తే అప్పుడే ఎలాగో సర్ది చెప్పి యివ్వవచ్చు."

"పరాయి సొమ్ము. జడ్జిగా యిలా చేయటం తప్పుకదా మాధవి" అయిష్టంగా అన్నాడు.

"అలా అనుకుంటే ఎలా యింకా రెండు గంటలే టైముంది. డబ్బు కట్టకపోతే మీరు, మీ పేరు ప్రతిష్టలు ఏమవుతాయి?"

జడ్జి, యీ సమస్యను ఎలా జడ్జిమెంట్ చెయ్యాలో అర్ధంకాలేదు.

9

దేవేంద్రనాధ్‌కు డబ్బు యిచ్చి తిరిగి బయలుదేరాడు' జడ్జి జగన్నాథం మనసు పరిపరివిధాలుగా వుంది. తను తప్పు చేశాడు. మనసులోనే అప్పటికి అరవైసార్లు అనుకున్నాడు అంతకంటె మార్గంలేదు.

ఫుట్‌పాత్ మీద నిలబడి టాక్సీకోసం వెతికాడు.

టాక్సి రావటంలేదు. ఎదురుగావున్న డ్రింక్ షాపు లోనికి వెళ్ళాడు. బేరర్ చార్టు అందించాడు. చార్టు తీసు కొని, 'బాదంపాలు ఒకటి' అన్నాడు. ఎదురుగా అద్దా లలో నుండి ఒక ముఖం పదిముఖాలుగా కనిపిస్తుంది.

ఎవరో అపరిచితుడు ఎదురుగా కూర్చున్నాడు. "మీకు బాదంపాలంటే యిష్టమా?" అడిగాడు. జగన్నాథం చిరాగ్గా చూశాడు. "ఏమిటి అలా చూస్తున్నారు, మీరు

నా టాక్సిలోనే స్టేషన్ నుండి యింటికి వెళ్ళారు."

"అలాగా" ముక్తసరిగా అన్నాడు.

"ఈ పేపరు చూడండి," అందించాడు.

పేపరులో ఒక కాలం చూసి విస్తుపోయాడు.

ధనలక్ష్మి విజయవాడ నుండి మద్రాసుకు వస్తుండగా ఒకేరకం బ్రీఫ్ కేసు తారుమారు చేసి దొంగపలాయనం. బ్రీఫ్ కేసులో రెండు లక్షలరూపాయలు నగలు, డబ్బు వున్నాయి.

"అయితే ఏమిటంటావ్?"

"నేనేమంటాను. ఆ డబ్బుతో మీ అవసరాలు తీర్చు కున్నారు. నా అవసరంకూడా తీర్చివేస్తే బాగుంటుంది" అతనన్నాడు.

"ఏమిటి మతిలేని మాటలు."

"రెండు లక్షలు కళ్ళచూసిన మీకే మతిలేకుండా వుండాలి. ఆ బాక్సు మీరే తీశారు అదేదానికి సాక్ష్యం" అంటూ జేబులో నుండి అట్టముక్క తీశాడు. దానిపైన ధనలక్ష్మి పేరు, విలాసం వుంది. "యిది ఆ బాక్సునుండి నేనే తెంపివేశాను. బుకాయిస్తే లాభంలేదు. మీ అవసరాలు మీరు తీర్చుకోండి, నాకు కావలసింది ఒక్క పది వేలు. క్రొత్త టాక్సీకి డబ్బు చాల్లేదు."

"బ్లాక్ మెయిలా?"

"ఇలాంటి పేర్లు నాకు తెలియవు. రిక్వెస్టుగా అడుగు తున్నాను. ఆపై మీ యిష్టం."

"ఆ బాక్సులో డెబ్బైవేలకంటె ఎక్కువలేవు."

"ఎంతుంటే నాకెందుకు నాకు కావలసింది పదివేలు."

బేరర్ డ్రింక్ తెచ్చాడు.

జగన్నాథం బాక్సులో నుండి పదివేలు తీసి యిచ్చాడు "ఆ కారుయివ్వు" అడిగాడు "భలేవారండి. ఈ కారు మీకిస్తే అడ్రసు మరిచిపోతానా? నథింగ్, ఆర్. ధన లక్ష్మి, చంగన్ స్ట్రీట్, అరుంధతి నగర్, మద్రాసు 600 012. వస్తాను" అని అతను లేచి గబగబ వెళ్ళబోయి ఆగాడు. "నా పేరు గుర్తించుకోండి. సి యు" వెళ్ళి పోయాడు.

జడ్జి జగన్నాథం చూస్తూవుండటం తప్ప ఏం చేయలేక పోయాడు.

మెల్లగా బయటకు వచ్చాడు. సిగర్ వెలిగించాడు.

ఎదురుగా బస్ స్టాపులో పేపరు చదువుతున్నాడు పరమేశం.

మనిషి చాలవరకు మారినట్లున్నాడు. నీటైన బట్టలు వేసుకున్నాడు. కళ్ళకు అద్దాలున్నాయి. తల, గడ్డం మాత్రం మారలేదు. అతను తనను చూశాడా? చూసీ చూడనట్లు వూరుకున్నాడా? ఆలోచిస్తుండగానే బస్ రావటం అతను బస్ ఎక్కి వెళ్ళిపోయాడు.

జగన్నాథం బరువుగా నిట్టూర్చి దగ్గరలో వస్తున్న టాక్సీని పిలిచి ఎక్కాడు. "టి. నగర్ పోనివ్వు" అన్నాడు.

కొన్ని నిముషాలలో టి. నగర్ అనసూయ డాబా ముందు ఆగింది టాక్సీ. టాక్సీకి డబ్బులు యిచ్చి లోపలకు నడిచాడు. లోపల అంతా ప్రశాంతంగావుంది.

డ్రాయింగ్ రూము కలయచూశాడు.

ఎవరివో బూట్లు విప్పివున్నాయి. పడకగదిలోనుండి మాటలు వినిపిస్తున్నాయి. మెల్లగా అడుగులు వేసి కర్టెన్

కాస్త తొలగించి చూశాడు. మెదడు మొద్దుబారి పోయింది.

అనసూయ ద్రాక్షపళ్ళు తినిపిస్తుంది. ఇద్దరు దగ్గరగా కూర్చున్నారు. ఆ రెండో మనిషి ఎవరో కాదు తనకాబోయే అల్లుడు ఇన్ స్పెక్టర్ చంద్రం. తన గుండెను రంపంతో కోసినట్లయింది. తల తిరిగిపోయింది.

"యింకా ఎన్నాళ్ళు యీ ముసుగులో" అన్నాడు.

"నీ పెళ్ళి అయ్యేవరకు" బుగ్గలు నిమిరింది.

జడ్జి జగన్నాథం అక్కడ నిలబడలేకపోయాడు. వళ్ళు తూలిపోతున్నట్లయింది. కాళ్ళు నిలదొక్కుకుని రోడ్డు మీదికి నడిచాడు. టాక్సీని పిలిచి ఎక్కి కూర్చున్నాడు.

ఇన్నాళ్ళు తన్నుతప్ప మరో పురుషుడి ముఖం తెలియదనుకున్న అనసూయ యింత నీచురాలా? ఇన్ స్పెక్టర్ చంద్రం యింత దుర్మార్గుడా? ఛి, ఛి తన జీవితంలో భయంకరమయిన రోజులు ప్రారంభమయ్యాయి.

ఇన్నాళ్ళు సంపాదించిన డబ్బు ఆ దుర్మార్గుడికి యిస్తుందన్నమాట.

టాక్సీ యింటిముందు ఆగింది. టాక్సీదిగి డబ్బులు యిచ్చి లోపల కెళ్ళబోయాడు. "నమస్తే సార్" చక్రవర్తి అన్నాడు.

"నువ్వా! యిక్కడికెందుకొచ్చావ్."

"మీరు యిచ్చిన పదివేలు చాలలేదు. యింకో ఐదు వేలయినా తీసుకుపోదామని" చక్రవర్తి నవ్వాడు.

"నా దగ్గర డబ్బులేదు."

"తప్పండి. నేను భగవంతుడిలాంటి వాడ్ని మీ దయ నాకు వుండాలి. ఎంత అడిగాను కేవలం ఐదువేలు."

అతనితో సంభాషణ మంచిది కాదని ఐదువేలిచ్చి గబగబ లోపలకు వెళ్ళిపోయాడు.

"ఎవరండి అతను?" వరండాలోనుండి చూసిన మాధవి అడిగింది.

జగన్నాధంకి ఏం చెప్పాలో తోచలేదు. "పద చెబుతాను" అంటూ లోపలకు దారితీశాడు.

10

"ఈ పెళ్ళి జరగటానికి వీల్లేదు." కటువుగా గంభీరంగా అన్నాడు జడ్జి జగన్నాధం.

"ఎందువల్ల?" సూటిగా అడిగింది మాలిని.

"చంద్రం గురించి నీకు తెలిసింది తప్పు."

"మీకు తెలిసిన రైటు ఏమిటో?"

"మాలిని" అరిచాడు "నీవు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయినంత మాత్రాన నాతో ఆర్గ్యుమెంట్ చేయక. యిది కోర్టుకాదు. చంద్రం ఒక వేశ్యతో వుండగా నేను చూశాను."

"మీరు వేశ్యదగ్గరకు ఎందుకెళ్ళారు?" కళ్ళలోనికి చూసి అడిగింది. జగన్నాధం ఖంగుతిన్నాడు. వెంటనే మాటరాలేదు. అయినా గొంతు పెగల్చుకొని "అది నీకు అనవసరం."

"నా భర్త విషయం నాకు చాలా అవసరం."

"ఇంకా నీకు భర్తకాలేదు."

"ఏది ఏమయినా నా భర్త మీలాంటి వాడుకాదు."

"అంటే నీ అభిప్రాయం."

"అనసూయ అనే అమ్మాయితో మీకు సంబంధం వుంది." చురుకుతగిలినట్లు చూశాడు. "అయితే నా గురించి

చాలా తెలుసుకున్నవన్నమాట. నా తప్పులు నా భార్యే లెక్కపెట్టలేదు.''

''కొన్ని విషయాలు భార్య అడగకపోవచ్చు, కాని కన్నబిడ్డలడుగుతారు'' సూటిగా అంది.

''నీకు సంజాయిషీ చెప్పవలసిన అవసరం నాకు లేదు'' అంటూనే ద్వారం వైపు తిరిగాడు.

ద్వారందగ్గర టాక్సీవాడు వినయంగా నమస్కారం పెట్టాడు.

జడ్జి జగన్నాథం గబగబ వెళ్ళాడు. ''ఏం కావాలి?''

''తమరు చాలా సీరియస్‌గా మాట్లాడుతున్నారు. నిలబడతాలెండి. మీరు కానివ్వండి.''

''అవసరం లేదు చెప్పు.''

''మరేంలేదు. టాక్సీవ్యాపారం లాభసాటిగా లేదు.''

''అందుకు నన్నేం చెయ్యమంటావ్?''

''మీరే అలా సెలవిస్తే ఏం మాట్లాడగలను. ఏదో తమ దయలో లారీ కొనాలనుకున్నాను. ఒక పాతిక వేలు యిస్తే.''

''పాతిక వేల రూపాయలా ఎక్కడ దొంగతనం చెయ్యమంటావ్?'' కోపంగా అన్నాడు.

''అంత శ్రమ మీకెందుకండి మీ యింట్లోనే వుందిగా. మళ్ళీ వస్తాను చూసివుంచండి!''

''నా దగ్గర డబ్బులేదు. అరిచి గీపెట్టినా చిల్లిగవ్వ యివ్వను.''

''చిల్లిగవ్వలు, చింతపిక్కలు నాకెందుకులెండి. ఏదో నాకు భగవంతుడు ఒక చెంచాడు జాలి యిచ్చాడు కాబట్టి ఏదో పరక అడుగుతున్నాను. ఆలోచించుకోండి. మళ్ళీ

పదినిముషాల్లో వస్తాను" అంటూ వెళ్ళిపోయాడు. ఎదురుగా జగన్ టాక్సీ దిగాడు.

అప్పుడే లోపలకి వస్తున్న జగన్ అడిగాడు "ఎవడు మామయ్యా వాడు?"

జగన్నాథం చటుక్కున సమాధానం యివ్వలేదు. క్షణం ఆగి "ఏదో వుద్యోగం కావాలట—జగన్ నీవు, మాలినికి పెళ్ళి చెయ్యాలనుకుంటున్నాను. ఎవరికి యిష్టమున్నా లేకపోయినా యిది నా నిర్ణయం."

"క్షమించండి మామయ్యా."

"జగన్" విస్తుపోయాడు.

"అవును మామయ్యా. ఇష్టంలేని భార్యతో ఏ భర్త కాపురం చెయ్యలేడు. మాలిని యిష్టప్రకారమే పెళ్ళి జరిపించండి" మౌనంగా లోపలకి వెళ్ళిపోయాడు.

11

గడియారం మూడు గంటలు కొట్టింది.

ఆఫీసురూంలో కూర్చున్నాడు జడ్జి జగన్నాథం. ముఖంలో అంతులేని బాధ, విపరీతమయిన అలసట, ఆవేదన కళ్ళుమూసుకుని కూర్చున్నాడు. మాధవి వచ్చింది. అతన్ని చూస్తూనే కళ్ళలో నీరు నిండాయి. దుఃఖం పొర్లుకువచ్చింది.

ఏదో అలికిడి అయినట్లు గబాలున కళ్ళు తెరిచాడు "మాధవి, ఏడుస్తున్నావా?" ఆత్రుతగా అడిగాడు.

"భోంచెయ్యండి."

"ఆకలిగాలేదు మాధవి."

"ఆకలిలేదని అంటకుండా ఎలాగండి? రండి ఒక్క ముద్ద తిందురుగాని" జగన్నాథం మెల్లగా లేచాడు.

మాధవి దగ్గరగా వచ్చాడు "నువ్వు ఫోంచెయ్యలేదు కదూ!"

మాధవి మాట్లాడలేదు.

"పద, వడించు వస్తాను."

మాధవి వెళ్ళిపోయింది.

జడ్జిజగన్నాథం ముఖం రంగు మారిపోయింది. గబాలున సొరుగులాగాడు. సొరుగులో రివాల్వర్ వుంది. వణికేచేత్తో అందుకున్నాడు. కోటుజేబులో పెట్టుకున్నాడు.

"మె ఐ కమిన్ సర్" ద్వారం దగ్గర నిలబడి అన్నాడు చక్రవర్తి.

జడ్జిజగన్నాథం సూటిగా చూసి "రా" కటువుగా అన్నాడు.

"డబ్బు అప్పుడే అందిందా?"

"కాదు. నీ చావు" అంటూ రివాల్వర్ గురిపెట్టాడు. చక్రవర్తి దగ్గరగా నవ్వాడు. "నా గుండె యీప్రక్క కాదు మిస్టర్ జగన్నాథం, నాకుడివైపు గుండెవుంది కొందరికి అలాగేవుంటుంది."

"ఏవైపునవున్నా నిన్ను చంపకుండా వదలను."

"అమాయక జగన్నాథం దొంగతనానికి కేవలం ఐదు సంవత్సరాలలోపలే జైలుశిక్ష కాని హత్యకు నీకు తెలుసు గదా" అంటూ గబాలున చేతిపైకొట్టాడు. అలా చేస్తాడని జగన్నాథం అనుకోలేదు.

రివాల్వర్ క్రిందపడిపోయింది.

"ఈ రివాల్వర్‌తో మాలాంటి వాళ్ళ పని. ఇప్పటికి డబ్బు అందనపోతే క్షమించి వదులుతున్నాను. ఈ రాత్రి తొమ్మిది గంటలకు - సెంట్ పీటర్సు చర్చి దగ్గరగావుంది

మా యిల్లు. ఇంటిముందు కొబ్బరిచెట్లు జంటగా వుంటాయి తిన్నగా వచ్చి డబ్బుయిచ్చి పరువు కాపాడుకో. డబ్బు పోతే సంపాదించుకోవచ్చు. పరువుపోతే ఎట్లా సంపాదిస్తావ్'' వెళ్ళబోయి ఆగి వెనుతిరిగి ''అన్నట్లు నీ ప్రియురాలు అదే అనసూయ, ఆమె గురించి మరొక విషయం కూడా చెప్పాలి.''

''ఏమిటది ఆ విషయం నీకెలా తెలుసు?''

''భగవంతుడులాంటి వాడినని చెప్పానుగా తినబోతూ రుచి అడగటమెందుకు. అక్కడికిరా మాట్లాడదాం'' వెళ్ళిపోయాడు చక్రవర్తి. జగన్నాథం నిశితంగా చూస్తుండిపోయాడు.

ఆలోచిస్తే యిదేదో మిస్టరీలా అనిపించింది.

ఫోంచేస్తున్నప్పుడు రెండువైపుల చూసి ఎవరూ లేదని తీర్మానించుకొని అన్నాడు ''మాధవి.''

''ఏమిటండి?''

''ఇదంతా నాకేదో అనుమానంగావుంది.''

''అనుమానమా? ఏ విషయంలో.''

''ఎవరో నాపై కక్షపూని యిలా సాధిస్తున్నారని అనుమానంగావుంది మాధవి. మొదటినుండి ఆలోచిస్తే డబ్బు పోవటం, ఆ అమ్మాయి డబ్బున్న బ్రీఫ్‌కేసు వదిలి వేయటం, అందులో వున్నది డెబ్భై వేలయితే రెండు లక్షలని పేపరులో వేయటం.''

''నాకు అలాగే అనిపిస్తుందండి. ఎవర్నయినా డిటెక్టివ్‌ను కన్సల్ట్ చేస్తే.''

''ఇంతకథ జరిగాక. నో. నో. ఈ వేళతో వాడి అంతు తేల్చివేస్తాను. ఆ చక్రవర్తిగాడు నేను బొమ్మనను కున్నాడు.''

"ఏం చేశాడు మామయ్యా" జగన్ గదిలోనికి వస్తూనే అన్నాడు.

ఇద్దరు తొట్రుపడ్డారు. చటుక్కున ఏం సమాధానం చెప్పాలో తెలియలేదు.

"ఏం లేదురా. ఎవడో రికమండేషన్ లెటర్ తెచ్చి వుద్యోగం యిప్పించమన్నాడు. ఆ రికమండ్ చేసిన వ్యక్తి ఎవరో నాకు తెలియదు" అన్నాడు జగన్నాథం.

"వుద్యోగం లేదంటే పోలా. ఎందుకు వాడితో రాద్ధాంతం" నవ్వుతూ వెళ్ళిపోయాడు.

12

రాత్రి ఎనిమిది గంటలయింది.

చిన్నగా పడుతున్న తుంపర, వీధి దీపాలు నిశ్చలంగా తడుస్తున్నాయి. ఆకాశమంతా తెల్లని మబ్బు కమ్మివుంది. అక్కడక్కడ వురుములు, అక్కడక్కడ మెరుపులు. చేతిలో గొడుగు తీసుకుని రోడ్డుపైకి వచ్చాడు.

అప్పుడే అటుగా వస్తుంది టాక్సి. "సెంట్ పీటర్స్ చర్చ్" అని చెప్పి ఎక్కి కూర్చున్నాడు. భూమి చల్లబడింది కాని, జగన్నాథం మెదడు వేడెక్కిపోయింది. జేబులోని సిగర్ తీసి వెలిగించాడు.

కొన్ని నిమిషాల తర్వాత సెంట్ పీటర్స్ చర్చ్ ముందు టాక్సి ఆగింది. "మళ్ళీవస్తానుండు" అంటూ తలెత్తి చూశాడు.

చర్చి వెనుకగా కొబ్బరిచెట్లువున్న అగ్గిపెట్టెలాంటి మేడ. లోపల లైటు వెలుగుతుంది. గొడుగు తెరిచి మేడ వైపు నడిచాడు. తలుపు దగ్గరగా వేసివుంది.

"చక్రవర్తి" పిలిచాడు. లోపలనుండి సమాధానం రాలేదు.

మెల్లగా తలుపు తోశాడు. కిర్రుమంటూ తెరుచుకుంది. లోపలంతా నిశ్శబ్దంగావుంది. గదంతా చిందరవంద రగావుంది. గొడుగునుండి నీరు కారుతూనేవుంది. ఆలో చిస్తూనే ముందుకు నడిచాడు.

సోఫాలో రివాల్వర్ వుంది. ఆలోచిస్తూనే రివాల్వర్ తీసికొని జేబులో పెట్టుకున్నాడు. ఎడమవైపు గదిలోనికి నడిచాడు. టేబులుపైన బ్రీఫ్ కేసుంది. విస్తుపోయాడు. అది తన బ్రీఫ్ కేసు 'అక్కడికెలా వచ్చింది?' అను కున్నాడు.

ధనలక్ష్మి యితనికి తెలుసా? ఇద్దరు కలిసి ఈనాటకం ఆడారా? మరి డబ్బులెందుకిచ్చినట్లు? అయోమయంగా వుంది. బ్రీఫ్ కేసులో అన్ని తన బట్టలు, పాకెట్ నోట్స్ వున్నాయి. అది వుంచాలా? తీసుకుపోవాలా? ధనలక్ష్మి బ్రీఫ్ కేసు యిక్కడ పడేస్తే తనకు సమస్యే వుండదు గదా!

అవతల గదిలో అలికిడి అయింది. గబగబ వెళ్ళి చూశాడు. పిల్లి అరుచుకుంటూ పారిపోయింది. వెనుతిరగ కుండా ఎదురుగావున్న మరొక గదిలోనికి నడిచాడు.

బెడ్ పై పడుకున్నాడు చక్రవర్తి. "చక్రవర్తి... చక్రవర్తి" పిలిచాడు. సమాధానం రాలేదు. తట్టి పిలి చాడు. ఐస్ను తాకినట్లయింది. నిశితంగా చూశాడు చక్రవర్తి చనిపోయివున్నాడు.

గుండాగిపోయినట్లయింది. మెదడు మొద్దుబారి పోయింది.

గబగబ బయటకువచ్చాడు.

ఆత్రుతగా, కంగారుగా టాక్సి ఎక్కి "పోనివ్వు" అన్నాడు.

టాక్సీ కదిలింది.

చక్రవర్తి ఎలా చచ్చిపోయాడు? ఆత్మహత్యా? లేక హత్యా?

హత్య ఎవరు చేస్తారు. వందల ఆలోచనలతో మెదడు బరువెక్కిపోయింది.

13

రాత్రి పన్నెండు గంటలయింది.

మూడుసార్లు మంచినీళ్ళు త్రాగి, ఆరు సిగరెట్లు వెలిగించాడు. మనసు పిచ్చెక్కినట్లుంది. తనవు స్మశానంలో వున్నట్లు అనిపిస్తుంది. ఆవేదన, ఆందోళన, కంగారులో మతి స్థిరంతప్పిపోతుంది. ఉండివుండి శరీరం వణికిపోతుంది. భయం సుళ్ళుతిరుగుతుంది. మాధవికి చెప్పాలా? వద్దా అన్న సందేహం.

బజర్ మ్రోగింది.

ఉలిక్కిపడ్డాడు. అంతలోనే సమర్థించుకున్నాడు. పోలీసులు యింత తొందరగా ఎందుకొస్తారు? అసలు తనే రిపోర్టు యిచ్చివుండవలసింది. అనుకుంటూనే మెల్లగా వెళ్ళి తలుపులు తెరిచాడు. వాన తుంపరగా పడుతూనే వుంది.

ఎదురుగా చంద్రం. "నువ్వా ఎందుకొచ్చావ్?" కఠినంగా అడిగాడు. అలోపు మాలిని, మాధవి, జగన్ వచ్చారు.

"మీ ఇల్లు సోదాచెయ్యాలి" అన్నాడు గంభీరంగా ఇనస్పెక్టర్ చంద్రం.

"వాట్ డు యు మీన్ ఇది జడ్జిజగన్నాథం ఇల్లని తెలీదా?" కఠినంగా అన్నాడు.

"ఐయామ్ సారిసర్. టాక్సీడ్రైవర్ చక్రవర్తిని చంపి

నందుకు మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాను" ఇనస్పెక్టర్ చంద్రం అన్నాడు.

పిడుగుపడ్డట్లయింది. "చంద్రం ఏమిటి నువ్వనేది మా నాన్న హత్యచేశారా?" మాలిని అంది.

"అవును. మీ రివాల్వర్ యిస్తారా లేక..." యిల్లు సోదా చేయమంటారా అనబోయాడు.

"అవసరం లేదు యిస్తాను" అంటూ విసురుగా లోపలకు వెళ్ళి రివాల్వర్ యిచ్చాడు. "యు ఆర్ అండర్ అరెస్టు సర్" అన్నాడు చంద్రం.

"లేదు ఆయన హత్యచేయలేదు. నా భర్త అలాంటి వాడుకాదు చంద్రం," అంటూ బావురుమంది మాధవి.

"క్షమించండి. నా డ్యూటీ నేను చేస్తున్నాను" చంద్రం అన్నాడు. ఆ మాటకు మాలిని శిలయిపోయింది. "చూడండి, మీ యిల్లు ఒకసారి సోదా చెయ్యాలి" ఇనస్పెక్టర్ చంద్రం అన్నాడు.

"అలాగే" మాధవి అంది.

ఇనస్పెక్టర్ లోపలకు నడిచాడు. ప్రతిగది నిశితంగా చూశాడు. ఒక్కొక్క గదిలో ఒక్కొక్క వస్తువును చూశాడు. ఆఫీసురూంలో బ్రీఫ్‌కేసు కనిపించింది. అది తీసుకొని వచ్చాడు.

"ఈ కేసు ఎవరిది?"

"మాదే" అన్నాడు జగన్.

"ఐ. సి. హత్య జరిగిచోట ఒక కేసువుంది. అందులో జడ్జి జగన్నాథంగారి బట్టలు, పుస్తకాలు వున్నాయి. దర్యాప్తులో యిది అవసరం. ఇది ధనలక్ష్మి కేసు."

ఎవరూ ఏమీ మాట్లాడలేదు.

జడ్జిజగన్నాథం అరష్టయిపోయాడు.

14

"జడ్జి చేసిన హత్య:—

ప్రఖ్యాత న్యాయమూర్తి జగన్నాధం, చక్రవర్తి అనే టాక్సీడ్రైవరును హత్యచేశాడు. కేసు విచారణ ప్రారంభ మవుతుంది."

పేపరు చదివి ప్రక్కన పెట్టింది మాలిని. నౌకరు తెచ్చిన కాఫీ తీసుకొని ఆఫీసుగదిలోకి నడిచి కాఫీ మాధవి ముందు పెట్టింది. "కాఫీ తీసుకోమమ్మా" అంది మాలిని. చదువుతున్న పుస్తకంలోనుండి తలెత్తి చూసింది. "ప్రాసిక్యూటర్ గా రాజీనామా యిస్తున్నానమ్మా" అంది మాలిని.

మాధవి ఆశ్చర్యంగా చూసింది. "ఎందుకు?"

"నేను ప్రాసిక్యూటర్ గా నా తండ్రే హత్య చేశా డని గ్రుచ్చి చెప్పాలి. కని పెంచిన తండ్రిని అలా చెప్పటం..."కళ్ళలో నీరు నిండాయి.

"నీవు వృత్తిధర్మం నిర్వర్తించు. కురుక్షేత్రం సంగ్రామంలో తనవాళ్ళను చంపలేనని అర్జునుడు అస్త్ర సన్యాసం చేసినప్పుడు కృష్ణుడేమన్నాడు. 'నీ విధి నీవు నిర్వర్తించు ఫలితం నాకొదిలేయ్" అన్నాడు. అలాగే పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నీ విధి నీవు నిర్వర్తించు. డాక్ లో నిలబడింది నీ తండ్రి అనే విషయం మరిచిపో. ఒక ముద్దాయిగా ఆలోచించు."

"అది కాదమ్మ."

"చట్టం దృష్టిలో తన, పర భేదంలేదు. న్యాయం దృష్టిలో అందరూ ఒకటే వొక్కు. ఒక్కమాట భారత స్త్రీగా నా మాంగల్యం నిలుపుకోవలసిన అవసరం

బాధ్యత నాకుంది. నా భర్త నిర్దోషి అని నాకు తెలుసు. నా నమ్మకాన్ని మానవులు చెరపలేరు."

"జీనియస్ లాయరును ఎవర్నయినా?"

"మీ నాన్న వాదించుకోలేరా?"

"అరష్టమయిన ముద్దాయి వాదించుకోవటం కష్టంగదా!"

"అవును. ఆ విషయం నేను ఆలోచిస్తాను. నేను చేసిన పూజలు ఫలిస్తే నా భర్త నిర్దోషి అవుతాడు." మాధవి కళ్ళలో నీరు నిండాయి. మాలిని వెళ్ళిపోయింది. బయట కారాగిన శబ్దం.

ఇనస్పెక్టర్ చంద్రం వచ్చాడు. "క్షమించండి" అన్నాడు వినయంగా.

"నిన్ను క్షమించవలసింది నేను కాదు."

"అదేమిటండి?"

"చంద్రం ఈ విచారణ పూర్తి అయ్యేవరకు నీవు యిక్కడకు రావటం మంచిదికాదు. ముద్దాయి యింటికి వేరే కారణాల్ని క్రోడీకరించుకొని మామూలు మనిషిగా రావటం నేను అంగీకరించను వెళ్ళిరా" అంది మాధవి.

15

కోర్టు యావత్తు కోలాహలంగావుంది.

పత్రికా విలేకర్లతో, ఫోటోగ్రాఫర్లతో, యితర లాయ ర్లతో కోర్టు నిండుగావుంది. ప్రాసిక్యూటర్ మాధవి కేసు రిఫర్ చేస్తుంది.

ముద్దాయిగా జగన్నాథాన్ని డాక్‌లో నిలబెట్టారు.

ప్రేక్షకులలో గుసగుసలు వినిపించసాగాయి. విధి ఎంత విచిత్రమయింది. అదే కోర్టులో తీర్పు చెప్పిన జస్టిస్ జగ న్నాథం, తీర్పుకొరకు కోర్టులో నిలబడ్డాడు అనుకున్నారు.

ఒకప్రక్క లాయరు మాధవి.

గడియారం పది గంటలు కొట్టింది.

న్యాయమూర్తి రాకను సూచించాడు కోర్టుగుమాస్తా. కోర్టుయావత్తు నిశ్శబ్దమయింది. సీలింగ్ ఫాన్ శబ్దం తప్ప మరేమి వినిపించటంలేదు. న్యాయమూర్తి న్యాయ సింహాసనం అధిష్టించాడు.

"జూలై 6 వ తేదీన, జరిగిన టాక్సీడ్రైవర్ చక్రవర్తి హత్యకేసు. ముద్దాయి జగన్నాథం విచారణ ప్రారంభం" గుమస్తా సూచించాడు. డాక్యుమెంట్స్ జడ్జిముందు వుంచారు.

ప్రాసిక్యూటర్ మాలిని తండ్రివైపు చూసింది. కళ్ళు చెమ్మగిల్లాయి. అయినా గొంతు సవరించుకొని చెప్పటం ప్రారంభించింది.

"మిలార్డ్! ది జంటిల్‌మన్ ఆఫ్ ద జ్యూరి!! యీ డాక్‌లో మీ ముందు నిలబడ్డ ముద్దాయి ఒకప్పుడు జస్టిస్ జగన్నాథం. నలుగురిలో పరువు ప్రతిష్టగల యీ మనిషి ఒక దొంగతనం, అది కప్పిపుచ్చుకో నేటందుకు ఒక భయంకరమయిన హత్య చేశాడు.

కొన్నాళ్ళ క్రితం అంటే కొన్ని రోజులక్రితం జూన్ 13 తేదీన ముద్దాయి జగన్నాధానికి రఘుపతి యాభైవేల రూపాయలు యిచ్చి దేవేంద్రనాథ్‌కు యివ్వమన్నాడు. ఆ రోజు ఆ డబ్బు యివ్వలేదు. ఎందువల్ల యివ్వలేదు?

ఒక మనిషికి దురవాట్లు వుంటే వేలకు వేలు మంచి నీళ్ళగా కరిగిపోతాయి. అలాంటి దురవాట్లలో జగన్నాధానికి ఒక వుంపుడుగత్తెవుంది. తన ఆస్తి అంతా ఆమెకు ధారాదత్తంచేసినట్లు ఈ డబ్బు ఆమెకు యిచ్చి

ఆ యాభైవేలు పూడ్చటానికి రైలులో దొంగతనం చేశాడు.

"మిలాడ్! రైలులో ఏం జరిగింది. ధనలక్ష్మి అనే యువతి రెండులక్షల ఖరీదు చేసే డబ్బు, నగలతో బయలు దేరింది. రెండులక్షలు ఖరీదుచేసే ఆ బ్రీఫ్ కేసులాంటి ఒక బ్రీఫ్ కేసు తన దగ్గరవుంది. బ్రీఫ్ కేసులు తారుమారు చేసి చాకచక్యంగా రెండులక్షలు కాజేశాడు. యీ విషయం పేపరులో ప్రకటించబడింది.

"అయినా ముద్దాయి చలించలేదు. అతను నీతివంతు డయితే, న్యాయమూర్తి అయినట్లయితే ఆ డబ్బు తిరిగి యిచ్చేవాడు. అలా యివ్వకపోగా అది తన స్వార్థానికి వినియోగించుకున్నాడు.

"యీ రహస్యం చక్రవర్తికి తెలుసు. ఎలా అంటే? చక్రవర్తి దగ్గర ధనలక్ష్మికి సంబంధించిన కార్డు వుంది. బ్రీఫ్ కేసునుండి ఆ కార్డు తెంపి, పేపరులో వార్త చూసి చక్రవర్తి బ్లాక్ మెయిల్ చేయడానికి పూనుకున్నాడు. జగన్నాథం ఎంత డబ్బు యిచ్చాడన్నది తెలియని విషయం.

"చక్రవర్తి ప్రవర్తనతో విసిగిపోయాడు జగన్నాథం. అతన్ని ఏ విధంగానయినా చంపాలని తీర్మానించు కున్నాడు. చక్రవర్తిని తృప్తిపరచటం తనవల్ల అయ్యే పని కాదు కాబట్టి, చక్రవర్తి పోలీసు రిపోర్టు ఇచ్చినా తనకే నష్టం అని చక్రవర్తిని చంపటానికి రివాల్వర్ తీసుకుని వెళ్ళాడు.

"మిలాడ్ జూలై 6వ తేదీ రాత్రి తొమ్మిదిగంటల సమయంలో చక్రవర్తికి తనకి వాగ్వాదం జరిగింది. యిద్దరు

కలియబడ్డారు. అదే సమయంలో రివాల్వర్‌తో కాల్చి చంపాడు ముద్దాయి జగన్నాధం.

"చక్రవర్తిని హత్యచేయటానికి ముద్దాయి జగన్నాధానికి తగిన కారణం వుంది. హత్యకు పూర్వం జరిగిన సంఘటనల దృష్ట్యా ఆలోచిస్తే జగన్నాధం చంపాడని రూఢి చేసుకోవచ్చు. హత్యకు ముందు, హత్య జరిగిన తరువాత ఏఒక్కరూ చక్రవర్తి యింట్లోకి వెళ్ళలేదు అని, ముద్దాయి ఒక్కడే చక్రవర్తి బ్రతికి వుండగా, చనిపోయాక చూసిన వాడని యీ హత్య జగన్నాధం చేశాడని ప్రాసిక్యూషన్ చెపుతుంది. కోర్టువారు అనుమతిస్తే యీ విచారణకు అవసరమయిన సాక్షులు, రుజువులు ప్రాసిక్యూషన్ ప్రవేశపెడుతుంది." అంది ప్రాసిక్యూటర్ మాలిని.

"జగన్నాధం నీ తరుపున లాయరెవరు?" జడ్జి ప్రశ్న.

"ఐ మె బి పర్మిటెడ్ టు డిఫెండ్ ది ఎక్యూస్డ్ మిలాడ్" అంది జస్టిస్ జగన్నాధం భార్య మాధవి.

కోర్టు యావత్తు విస్తుపోయాయి. భర్త తరపున వాదించటం లక్షల కేసుల్లో ఒకటి కావచ్చు. అంతకంటె తల్లి, కూతుళ్ళ వాగ్వాదం మరీ విచిత్రంగా వుంది.

జగన్నాధం తలెత్తి కూతురువైపు భార్యవైపు, చూశాడు. యింకో సమయంలో అయితే ఎంతో సంతోషించేవాడు. కాని యిప్పుడు తన స్థితి వేరు.

"ప్రాసిక్యూటర్ గారు కేసు ప్రారంభించవచ్చు." అన్నాడు జడ్జి.

మాలిని గొంతు సవరించుకొని, "ప్రాసిక్యూషన్ మొదటి సాక్షిగా యీ కేసు దర్యాప్తు చేసిన ఇన్‌స్పెక్టర్ అంద్రాన్ని కోర్టువారు అనుమతితో పిలుస్తున్నాను" చంది.

ఇనస్పెక్టర్ చంద్రం విట్నెస్ బాక్సులో ఎక్కి ప్రమాణం స్వీకరించి వుద్యోగర్హతల్ని తెలియపరచి డైరీ తీశాడు.

"జూలై 6వ తేదీన సెంటిపీటర్స్ చర్చి దగ్గర చక్రవర్తి అనే వ్యక్తి హత్య చేయబడ్డాడని ఫోను రావటంతో హుటాహుటిగా అక్కడకు వెళ్ళాను."

"యీ విషయం మీకెలా తెలిసింది?"

"ఒక మగమనిషి ఫోన్ చేశారని కంట్రోల్ స్టేషన్ కానిస్టేబుల్ చెప్పాడు. ఆ తరువాత హత్య జరిగినచోటుకు వెళ్ళాను. ఒక జత అడుగులు అన్ని గదులలోనికి నడిచినట్లున్నాయి. హత్యముందు వర్షం కురిసివుండటంవల్ల యీ అడుగు జాడలు కనిపించాయి."

"మరెవరు ఆ స్థలంలోనికి వెళ్ళలేదు అన్నమాట."

లేదన్నట్లు చెప్పాడు ఇనస్పెక్టర్.

"అని ఎలా నిర్ధారణగా చెప్పగలరు?"

"సాయంకాలం ఆరుగంటలనుండి వర్షం ఏకధాటిగా కురుస్తుంది. డాక్టర్ రిపోర్టు ప్రకారం హత్య ఎనిమిదిన్నర, తొమ్మిదిన్నర మధ్య జరిగివుండాలని తేలింది. ఆ తరువాత ఫోటోగ్రాఫర్ల సహాయంతో ఫోటోలు తీయించాను. పాదాలజిస్టు వేలిముద్రలు తీశాడు. హతుడు రివాల్వర్ అంటే వెబ్‌స్టర్ .48 రివాల్వర్ బుల్లెట్ వల్ల చనిపోయాడని, అది రైట్ వెంట్రికల్ ఆఫ్ ద హార్ట్‌లో దూసుకుపోవటంవల్ల మరణించాడు. స్టెయినింగ్ గుర్తులను బట్టి అప్పటికి గంట, గంటన్నరలోపు కాలంలో ప్రాణం పోయివుండాలన్నారు డాక్టర్."

"అది ఎక్సిబిట్ చేశారా?"

"ఎక్సిబిట్ 'ఏ'గా రివాల్వర్ బుల్లెట్, ఎక్సిబిట్ 'బి'గా జస్టిస్ జగన్నాథం దగ్గర వున్న రివాల్వర్ ఎక్సిబిట్ చేయటం జరిగింది."

"అది జడ్జి రివాల్వర్ అని ఎలా నిర్ణయించారు?"

"ఆయనే ముద్దాయిగా నిర్ణయించలేదు. కాని ఆ గదిలో ఒక బ్రీఫ్ కేసు వుంది. అందులో డ్రెస్, డాక్యుమెంట్స్‌ను బట్టి జస్టిస్‌కు చక్రవర్తికి సంబంధం వుందనుకున్నాం."

"అనుమానించటానికి యిదొక్కటే కారణమా?"

"కాదు. యీ నగరంలో .48 వెబ్‌స్టర్ రివాల్వర్లు పన్నెండుగురికి వున్నాయి. వాటిలో జస్టిస్ జగన్నాథం ఒకరు. ఆయన రివాల్వర్ చూశాక అందులో ఒక బుల్లెట్ లేకపోవటం, రివాల్వర్ బేరల్ గుండు పేల్చటంవల్ల వచ్చే వాసనను బట్టి జస్టిస్ జగన్నాథం అది వినియోగించి వుండాలనుకున్నాం."

"బ్రీఫ్ కేసు ఆయన అక్కడ వదిలివేశాడా?"

"అవును. అది ఎక్సిబిట్ 'సి'గా ప్రవేశపెట్టాం."

"ధనలక్ష్మి రెండులక్షలగురించి మీ అభిప్రాయం."

"సాక్ష్యాన్నిబట్టి ధనలక్ష్మి, జగన్నాథం ఒకే కంపార్టుమెంట్‌లో ప్రయాణం చేయటం బ్రీఫ్ కేసు మార్చటం రెండులక్షలు తస్కరించటం జరిగింది."

"అది ఎలా నిర్ణయించారు."

"ధనలక్ష్మి బ్రీఫ్ కేసు జగన్నాథం యింట్లోనే వుంది."

"అది కాక మరేమయినా చెప్పగలరా?"

"రఘుపతి యిచ్చిన యాభై వేలు ఆ రోజు కట్టకుండా మూడవరోజు కట్టాడు. అది రఘుపతి యిచ్చిన కరెన్సీ

కాదు వేరే కరెన్సీ."

"ధనలక్ష్మి బ్రీఫ్ కేసు, ఆమె అడ్రసు కార్డు ఎక్సిబిట్ చేశారా?"

"ఎక్సిబిట్ 'డి'గా ఎక్సిబిట్ చేశాను. వాటిపై గుర్తులు పెట్టాను."

"అతని వ్యక్తిత్వం గురించి మీ దర్యాప్తులో తెలిసిం దేమిటి?"

"అతనికి అనసూయ అనే స్త్రీతో అక్రమ సంబంధం వుందని, అనసూయను అడగటంతో నిజమేనని ఆమె అంగీకరించింది."

"క్రాస్ చేసుకోవచ్చు." మాలిని, తల్లివైపు చూసింది. మాధవి మెల్లగా లేచి ఇనస్పెక్టర్ దగ్గరకు నడిచింది. "ఆరుగంటలనుండి వర్షం కురవటంవల్ల బయటనుండి ఎవరు లోపలకు వెళ్ళినా తెలుస్తుంది."

"అవును."

"మధ్యాహ్నం పన్నెండుగంటలకే ఎవరయినాలోపలకు వెళ్ళారనుకోండి, వర్షం కురుస్తుండగా వచ్చినా అడుగులు పడవుగదా!"

"పడవు." ఇనస్పెక్టర్ అన్నాడు.

"హత్య ఎక్కడ జరిగింది?"

"హాలు మధ్యలో."

"శవం ఎక్కడుంది?"

"బెడ్ పైన."

"అక్కడకు నడిచి వెళ్ళిందంటారా?"

"అబ్బె కాదండి శవాన్ని ముద్దాయి తీసుకువెళ్ళి బెడ్ పై పడుకోబెట్టాడు" ఇనస్పెక్టర్ అన్నాడు.

"గుడ్. ఆ అవసరం ముద్దాయికి ఏమిటో ఆలోచించి చెప్పగలరా?"

"ఎవరయినా చూస్తారేమో అని అలా చేసివుండ వచ్చు."

మాధవి నవ్వింది. "రివాల్వర్‌తో కాల్చినప్పుడు అంత శబ్దం వచ్చినప్పుడు ఎవరూ చూడలేదు. కాని యింటి మధ్యలో శవాన్ని ఎవరయినా చూస్తారని బెడ్‌పై వేశాడు. అయినా ఎవరో చూసి మీకు రిపోర్టు యిచ్చారు."

"అబ్జక్షన్ మిలార్డ్! అక్కడ ఏం జరిగిందో ఎలా జరిగిందో సాక్షికి తెలియవలసిన అవసరం లేదు."

"నో మిలార్డ్. ఎలా జరిగినా ఇన్వెస్టిగేషన్ ఆఫీసరుగా వూహా అవసరం ఏమిటి అన్నది ప్రశ్న."

"అభ్యంతరం అంగీకరిస్తున్నాం." మాలిని కూర్చుంది.

మాధవి గొంతు సంవరించుకొని "జస్టిస్ జగన్నాధం బ్రీఫ్ కేసుతో చక్రవర్తి దగ్గరకు వచ్చాడా? లేక బ్రీఫ్ కేసు లేకుండా వచ్చాడా?"

"బ్రీఫ్ కేసుతో వచ్చి అక్కడ మరచిపోయివుండాలి."

"బ్రీఫ్ కేసులు మార్చి దొంగతనం చేశాడంటున్నారు."

"అంటే చక్రవర్తి దగ్గర నుండి తీసుకొనివుండాలి."

"చక్రవర్తికి బ్రీఫ్ కేసు ఎలా వచ్చింది?"

"చక్రవర్తి, ధనలక్ష్మితో పరిచయం పెట్టుకొని వుండాలి."

"గుడ్ అసలు ధనలక్ష్మి ఎవరు? ఎక్కడవుంది?"

"తెలీదు."

"అంటే దర్యాప్తు చేయలేదా."

"చేశాము. పోలీస్ రిపోర్టు యిచ్చిన ఆమె ఆ అడ్రసు దగ్గర లేదు."

మాధవి జడ్జివైపు తిరిగి "మిలార్డ్! యీ సాక్షిని కొంత విచారణ తరువాత ప్రవేశపెట్టవలసినదిగా కోరుతున్నాము" అంది.

మాలిని లేచి "నో మిలార్డ్ తగిన కారణం లేకుండా ఒక సాక్షిని రెండుసార్లు ప్రవేశపెట్టడం జరగదు."

మాధవి నవ్వింది. "మిలార్డ్! ఇనస్పెక్టర్ చంద్రం కొన్ని విషయాలు స్థూలంగా పరిశీలించలేదు. ఒక మనిషి రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో ఫోన్ చేశాడు. అతనెవరు? అతనికి ఎలా తెలిసింది? హత్య ఎలా చూశాడు? పోతే ధనలక్ష్మి ఎవరు? అసలు డబ్బు, నగలు రెండు లక్షలు పోయాయా? కేవలం రిపోర్టు యిచ్చి మౌనంగా వూరుకుంది. దానిగురించి దర్యాప్తు చేయమని ఎవరిని కోరలేదు. అంటే పోయినవి రెండులక్షలా? రెండువేలా? వాటిని ముద్దాయి ఎక్కడ అమ్మాడు? ఈ వివరాలు సేకరించలేదు.

ఇకపోతే చక్రవర్తికి, ధనలక్ష్మికి సంబంధం ఏమిటి? హత్య జరిగినచోటునుండి శవం ఎందుకు మార్చబడింది? యివన్నీ అనుమానాలే కదా!"

జడ్జి నవ్వాడు "యు ఆర్ రైట్. కొంత విచారణ అనంతరం యీ సాక్షిని ప్రవేశపెడతాం" అన్నాడు.

మాలిని మాట్లాడలేదు.

ప్రాసిక్యూషన్ తరువాత సాక్షిగా గవర్నమెంట్ సర్జన్ విట్నస్ బాక్స్‌లో నిలబడి ప్రమాణంచేసి వుద్యోగార్హతల్ని తెలియచేశాడు. "జూలై 6వ తేదీన చక్రవర్తి

హత్యగురించి మీకు గుర్తుంది కదూ!''

"ఉంది. ఆరోజు రాత్రి పదిన్నర గంటల ప్రాంతంలో ఇనస్పెక్టర్ చంద్రం సెంట్ పీటర్స్ చర్చి వెనుకకు రమ్మని ఫోన్ చేశారు. అక్కడకు వెళ్ళాను. ఆ యింటి బెడ్ రూంలో శవంవుంది. ఆవ్యక్తి పిస్తోలుతో చంప బడ్డాడు. బుల్లెట్ రైట్ వెంట్రికల్ ఆఫ్ ద హార్ట్‌లో నుండి దూసుకుపోవటంవల్ల రక్తం ఎక్కువగానే కారింది. అదే రక్తం హాలులో ఒకచోట అరచేతి వెడల్పున కారి వుంది.''

"ఆ శవాన్ని పోష్టుమార్టం చేశారు?''

"చేశాను. శవం గుండెలో పిస్తోలుగుండు వుంది.''

"అది యిదేనా?'' ఎక్సిబిట్ 'ఎ'గా చూపిన బుల్లెట్ చూపించాడు.

"ఇదే దీనిపై మార్కు చేశాను.''

"హత్య ఎప్పుడు జరిగింది చెప్పగలరా?.'

"8-30కీ, 9-30కి మధ్య జరిగివుండాలి.''

"ఎలా నిర్ణయించారు?''

"శవం యొక్క స్టెయినింగ్ నుబట్టి, రిగర్ మార్టిస్ గుర్తుల్నిబట్టి చెప్పగలను'' డాక్టర్ అన్నాడు.

"హంతకుడు గురి తెలిసినవాడయివుండాలంటూరా?''

"అవసరంలేదు. బుల్లెట్ చాలా దగ్గరనుండి కాల్చ బడింది.''

"తరువాత శవంవున్న చోట హత్య జరిగిందా, లేక శవాన్ని మార్చటం జరిగిందంటూరా?'' పి. పి. మాలిని ప్రశ్న.

"హాలుమధ్యలో రక్తం వుండటంవల్ల అది, హంతుడు

'బి' గ్రూపుకు చెందినది కావటంవల్ల కొంత అనుమానించవచ్చు. పోతే బుల్లెట్ రంధ్రం, పైన షర్టు గుడ్డకయిన రంధ్రం పడున్న శవానికి ఒకేలా లేవు. షర్టు రంధ్రం బుల్లెట్ రంధ్రానికి మూడు అంగుళాలు పైకి జరిగింది కాబట్టి శవాన్ని లాక్కొచ్చి బెడ్ పై వేశారని అనుమానించవచ్చు."

"క్రాస్ ఎగ్జామినేషన్ చేయవచ్చు" అంది పి. పి.

లాయరు మాధవి లేచి నుంచుంది. కోర్టులో ఒక విధమయిన సంచలనం చెలరేగింది. "శవం హాలులోనుండి బెడ్ రూంలోకి లాక్కొచ్చి వేశారన్నారు" అంది మాధవి.

"అవును."

"అయితే ముద్దాయి అడుగులు కొన్ని చెడిపోయి వుండాలి."

"అవును శవాన్ని ఎటుతిప్పినా రక్తం కారివుండేది దారిలో అయివుండేది. శవాన్ని వెల్లకిలావుంచే చేతులు క్రింద చేతులు వేసి లాక్కొచ్చివుండాలి. అలాంటప్పుడు ముందు నడిచినవ్యక్తి పాదముద్రలు చెడిపోయే అవకాశం వుంది."

"శవానికి గాయాలుగాని కలయబడ్డటు సూచనలున్నాయా?"

"ఉన్నాయి. నలిగిన పాంటుగాక, కొత్త చొక్కా మెడ భాగంలో ఎవరో బలవంతంగా చింపటంతో చిరిగింది కాబట్టి వీపుభాగంలో కమిలిన దెబ్బను బట్టి కలబడివుండాలి."

"హంతుడు పడుకొనివుండగా రివాల్వర్ పేలిందా?

నిల్చునివుండగా పేలిందా?'' మాధవి అడిగింది.

''పడుకొనివుండగా పేలింది. ఏమంటే రక్తం క్రిందకు కారలేదు ప్రక్కకు కారింది కాబట్టి, పడుకొనివుండగా హత్య జరిగింది.''

''హతుడితో కలియబడటానికి ముద్దాయి బలవంతుడయి వుండాలా?'' అడిగింది.

''కలియబడటానికి బలవంతుడయివుండాలి. కాని, రివాల్వర్ పేల్చడానికి బలవంతుడు కానవసరం లేదు'' డాక్టర్ అన్నాడు.

''థాంక్స్ డాక్టర్'' అంది మాధవి.

కేసు మరునాటికి వాయిదా వేయబడింది.

16

మాధవి, జస్టిస్ జగన్నాథం గదిలో కూర్చుని కేసు స్టడీ చేస్తుంది. బయట కిటికిలోనుండి కొబ్బరిఆకుల మధ్య వెన్నెల కనిపిస్తుంది. కళ్ళు తీక్షణంగావున్నాయి. ముఖం గంభీరంగా వుంది. దిక్కుతోచనట్లు అయోమయమయిన ఆలోచనలు.

''సిస్టర్'' అంటూ జగన్ గదిలోనికి వచ్చాడు. తల తిప్పి ఏమిటన్నట్లు చూసింది. ''నీకోసం ఎవరో వచ్చారు'' అన్నాడు.

''రమ్మను'' అంది మాధవి. అతను లోపలికి వచ్చాడు. ట్వీడ్ షూటులో ఎర్రగా, అందంగా, హుందాగా వున్నాడు. వయసు ముప్పైవుంటుంది. నవ్వుతూవుండే పెదవులు, నిశితమయిన చూపులు, సన్నని మీసకట్టు ''నమస్తే'' అన్నాడు.

''నమస్తే కూర్చోండి. మీరు జడ్జిగారికోసం వచ్చారా?''

"అవునండి పేపరులో చూశాను." అంటూండగానే జగన్ వెళ్ళిపోయాడు.

"క్షమించండి. మీకోసం నేను రావలసింది" అంది మాధవి.

"చెప్పండి. మీకు కాలం తక్కువ. రాకపోకలకి కాలం ఖర్చు చేస్తే ఎలా? యింతకీ విషయం ఏమిటి?"

"మా తమ్ముడు వున్నాడని అలా అన్నాను."

"నాకు తెలుసు. మీరు అలా అనలేదనుకోండి. నేను డిటెక్టివ్ నని ఆయనకు తెలిసిపోతుంది. కష్టమది పాయింట్. ఈ విషయంలో నా సహాయం ఏం కావాలి? అంటూ సోఫాలో వెనక్కి వాలి కూర్చున్నాడు ప్రఖ్యాత డిటెక్టివ్ చక్రధర్.

"ఈ కేసులో కనిపించని యిద్దర్నీ, కనిపించే యిద్దర్ని అనుమానించాల్సివుంటుంది. మొదట మా జగన్, రెండు రఘుపతి. కనిపించని యిద్దరు పరమేశం, రెండు ధనలక్ష్మి వీరితో చక్రవర్తికి సంబంధం వుండివుండాలి."

"వీళ్ళ నలుగురూ ఎవరు?"

వివరించి చెప్పింది మాధవి.

"యీ కేసుగురించి చదివినా, కేసులో సాక్ష్యాల్ని బట్టి చూసినా ఒక విషయానికి, మరొక విషయానికి ఏదో సంబంధం వుండివుండాలనిపిస్తుంది" అన్నాడు చక్రధర్.

"నాకూ అదే అనుమానం. కోర్టులో ఎంత వాదించినా నేల విడిచి సాము చెయ్యం అవుతుంది."

"సరే మీ కార్యక్రమం మీరు కానివ్వండి. నేను ఒక సారి జస్టిస్ జగన్నాథంగారితో మాట్లాడి నా దర్యాప్తు నేను చేస్తాను."

"చక్రధర్ నా భర్త నిర్దోషి. నీ శాయశక్తులా ప్రయత్నించు" కళ్ళు చెమ్మగిల్లాయి.

"మీరేం బాధపడకండి. ఈ కేసులో విజయం మనదే" హుషారుగా కదిలాడు చక్రధర్.

మాధవి విస్తుపోయింది.

17

"మిలార్డ్ ప్రాసిక్యూషన్ తరువాత సాక్షిగా అనసూయను కోర్టువారి అనుమతితో పిలుస్తున్నాను." అంది మాలిని.

అనసూయ విట్నెస్ బాక్సులోనికి ఎక్కి ప్రమాణం స్వీకరించింది.

"చూడండి, జగన్నాథంతో మీకు అక్రమ సంబంధం వుంది కదూ!" మాలిని అడిగింది.

కోర్టు యావత్తు గుసగుసలు చెలరేగాయి, "వుంది" అంది తలవంచి అనసూయ.

"మీకు జగన్నాథం చాలాసార్లు డబ్బు ఎక్కువగా యిచ్చేవాడు కదూ!"

"లేదు."

"అబద్ధం, మిలార్డ్ యీమె ఒక వేశ్య..."

"అబ్జక్షన్ మిలార్డ్! మై లెర్నెడ్ ఫ్రెండ్ ప్రాసిక్యూటర్ మాలినిగారు అనసూయను వేశ్య అని సంబోధించటం సహించదగ్గ విషయం కాదు. ఏమంటే ఆమె వేశ్య అని రుజువుచేయటానికి తగిన కారణాలు చూపాలి. కారణం లేకుండా సాటి స్త్రీని వేశ్య అనటం సమంజసం కాదు."

"నో మిలార్డ్! ఒక వ్యక్తికి భార్య వుండగా ఆ

వ్యక్తితో సంబంధం పెట్టుకున్న యువతిని ఏమనాలి?"

జడ్జికి ఏమనలో తోచలేదు. మాధవి గంభీరంగా అనసూయ ముఖంలోనికి చూసింది. "మిలార్డ్ సమయం వచ్చింది కాబట్టి వివరించక తప్పదు. అనసూయ అనబడే యీ స్త్రీ జస్టిస్ జగన్నాథం మొదటి భార్య."

కోర్టులో బాంబు పేలినట్లుంది. అందరి కళ్ళు అనసూయను జగన్నాథాన్ని చూశాయి.

"జస్టిస్ జగన్నాథం పెళ్ళి ఒక గుళ్ళో జరిగింది. ఆ తరువాత ఆమె ఏమయిందన్నది ప్రశ్న కాదు. ఏడేళ్ళు కనిపించని యీమె చనిపోయిందని 'ప్రిజమ్షన్ ఆఫ్ డెత్ సర్టిఫికెట్' తీసుకొని ఆయనకు స్నేహితురాలిగా వున్న మాధవి అనే నన్ను పెళ్ళి చేసుకున్నారు." ఖండితంగా అంది మాధవి.

"అభ్యంతరం అంగీకరిస్తున్నాను."

మాధవి మౌనంగా కూర్చుంది.

మాలినికి ఏమడగలో తోచలేదు.

"క్రాసు చేసుకోవచ్చు" అంది.

మాధవి చటుక్కున లేచి "నో క్వశ్చన్" అంది.

ప్రాసిక్యూషన్ తిరువాత సాక్షిగా రఘుపతి విట్నెస్ బాక్స్‌లో ఎక్కాడు. ప్రమాణం చేశాడు. "చూడండి మీరు యాభైవేలు, దేవేంద్రనాథ్‌కు యివ్వమని యిచ్చారు కదూ!"

"అవును."

"ఆరోజే డబ్బు కట్టాడా?"

"లేదు మూడో రోజు కట్టటం జరిగింది."

"క్రాస్ చేసుకోవచ్చు" అంది.

మాధవి, రఘుపతి ముఖంలోనికి చూసింది. "చూడండి మీరు యాభైవేలు జగన్నాథం గారికి యిచ్చారు కదూ!"

"అవును."

"యివ్వ లేదంటాను."

"అబద్ధం యిచ్చానండి భగవంతుడు సాక్షి."

"మీరు యాభైవేలు యిచ్చినట్లు సాక్ష్యం ఏమన్నా వుందా?"

"లేదండి."

"అంటే జగన్నాథంగారిపై మీకంత నమ్మకం వుందన్నమాట."

"అవునండి" అన్నాడు రఘుపతి "అంటే నీవు నాకు డబ్బు యివ్వలేదని ఆయన ఒక్క మాటంటే మీరేం చేయలేరు."

"అవునండి."

"దట్సాల్ మిలాడ్."

ప్రాసిక్యూటర్ "తరువాత సాక్షిగా జగన్నాథం గారి భార్యను కోర్టువారి అనుమతితో పిలుస్తున్నానంది."

మాధవి నల్లగౌనుతీసి చైర్ పైనవేసి విట్నెస్ బాక్స్‌లో నిలబడింది. ప్రమాణం చేశాక మాలిని, మాధవి దగ్గరకు వచ్చింది.

"చూడండి మీభర్త యాభైవేలు పోగొట్టానన్నారు. మీరు నమ్మారా?"

"భారతదేశంలో ఆదర్శ స్త్రీ కొంతకాలం కాపురం చేశాక భర్త మనస్తత్వం తెలుసుకుంటుంది కాబట్టి నేను నమ్మాను."

"ఆ డబ్బుకోరకు మద్రాసు వెళ్ళారా."

"అవును."

"డబ్బు తెచ్చారా."

"అవును."

"ఎక్కడదని మీరడగలేదు?"

"ఎవరో అనామకురాలు బ్రీఫ్ కేసు వదిలి తనకేసు తీసుకు వెళ్ళిందన్నారు. ఆ బ్రీఫ్ కేసులో డబ్బు అవసరానికి వినియోగించాం. ఆమె వివరాలు తెలిస్తే యివ్వాలనుకున్నాం."

"ఆ డబ్బెంత?"

"డైభై వేలు." మాధవి అంది.

"కాదు రెండు లక్షలు."

"మీరు చూశారా?" సూటిగా అడిగింది మాధవి.

మాలిని వెంటనే "నేను చూడవలసిన అవసరం లేదు."

"చూడండి. రెండు లక్షలు పోయిన మనిషి ఎలా వుంటుంది? పోలీస్ డిపార్టుమెంట్‌ను ఎలా వత్తిడి చేస్తుందో వూహించవచ్చు. పేపరులో ప్రకటించిన ఆమె ఏమయిందో తెలియనపుడు పోయినవి రెండులక్షలవుచ్చు, రెండు వేలవచ్చు."

"చక్రవర్తి బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని మీకు తెలుసా?"

"తెలుసు."

"హత్యజరిగిన రాత్రి అంటె జూలై 6వ తేది రాత్రి మీ భర్త ఎన్నిగంటలకు బైటకు వెళ్ళారు."

"ఎనిమిది గంటల ప్రాంతం."

"క్రాసు చేసుకోవచ్చు." అంది మాలిని. మాధవి నవ్వింది. "నో క్వశ్చన్" అంది విట్నెస్ బాక్స్‌లోనుండి దిగివస్తూ.

ప్రాసిక్యూషన్ తరువాత సాక్షిగా టాక్సీ డ్రైవర్ శ్రీపతి విట్నెస్ బాక్స్‌లోఎక్కి ప్రమాణం స్వీకరించాడు.

"నీ పేరు?" మాలిని ప్రశ్న.

"శ్రీపతండి." అన్నాడు శ్రీపతి.

"జూలై 6వ తేది రాత్రి ఒక వ్యక్తి నీ టాక్సీలో సెంట్ పీటర్స్‌చర్చి కెళ్లాడు కదూ!"

"అవునండి."

"అతను యీ కోర్టులో వున్నాడా?"

"అయ నేనండి"అంటూ జగన్నాథాన్ని చూపించాడు.

"తిరిగి ఎంత సేపట్లో వచ్చాడు," మాలిని అడిగింది.

"పది నిమిషాల్లో వచ్చారండి."

"అప్పుడా మనిషి ఎలా వున్నాడండి?"

"కంగారుగా భయంగా వున్నాడండి."

"క్రాస్ చేసుకోవచ్చు." అంది పి. పి. మాలిని.

మాధవి అతని ముఖంలోనికి చూసి "చూడు శ్రీపతి, జగన్నాథం వెళ్ళేటప్పుడు గాని, తిరిగి వచ్చేటప్పుడుగాని చేతిలో ఏమయినా వుందా?"

"గొడుగు తప్ప మరేం లేదండి."

"మీరు ఆగినచోటు లైటు క్రింద కదూ!"

"కాదండి. ఆ ప్రాంతంలో లైటు లేదు."

"అయితే ఆ మనిషి కంగారు, భయం నీ కెలా తెలిసింది?" అడిగింది. శ్రీపతి గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లయింది "తెలీదండి."

"నో క్వశ్చన్ మిలార్డ్" అంది మాధవి.

జడ్జి టైము చూసి "యింకా ఐదు నిమిషాలే వ్యవధి వుండటంచేత ఈ కేసు విచారణ వాయిదా వేస్తున్నాను" అన్నాడు.

18

డిటెక్టివ్ చక్రధర్ బయలుదేరాడు.

రఘుపతి యింటికి కొద్ది దూరంలో మేకప్ మార్చుకుని కూర్చున్నాడు. ఆ సమయంలో మాధవి అయినా సరే అతను చక్రధర్ అని అనుమానించటానికి అవకాశం లేదు.

రాత్రి తొమ్మిది గంటలయింది.

వీధి రెండువైపుల చూశాడు.

తన నెవరూ గమనించటం లేదు. చటుక్కున గోడ దూకి లోపల ప్రవేశించాడు. ఆ యింటి చుట్టూ చెట్లు వుండటంచేత వెలుగుతున్న ఒక్క లైటు సరిగా కనిపించటం లేదు. చెట్ల చాటుగా ఆ మేడ వెనుక భాగంలోనికి వెళ్లాడు.

వెనుక రేకుల షెడ్ వుంది. అది కారు షెడ్ కాదు. మనుషులు వుంటున్న యిల్లు. అందులో తోటమాలి కేశవులున్న సంగతి చక్రధర్‌కి తెలుసు. నక్కుతూ కిటికీ దగ్గరకు నడిచాడు. లోపలనుండి మాటలేవో వినిపిస్తున్నాయి.

జేబులోనుండి రివాల్వర్ తీసి తలుపు తట్టాడు.

తోటమాలి కేశవులు తలుపు తెరిచాడు.

గబాలున లోపల ప్రవేశించి తలుపు బిగించాడు చక్రధర్.

"ఎవరు?" కంగారుగా అన్నాడు కేశవులు. "అరవక నాకోసం పోలీసులు తిరుగుతున్నారు." అంటూ రివాల్వర్ చూపాడు. లోపలవున్న కేశవులు భార్య, కేశవులు బిగుసుకు పోయారు. కొంత సైకాలజీ అర్థమయింది డిటెక్టివ్ చక్రధర్‌కి.

"చూడు కేశవులు. రఘుపతిగారు వూళ్ళోలేరా?"

తెలిసినట్లు అడిగాడు.

కేశవులు భయంగా చూసి "లేరండి" అన్నాడు.

"అయ్యో నీవు అరష్టయి పోతావే."

కేశవులు వణకిపోయాడు "ఎందుకండి?"

"ఆరోజు జగన్నాధంకి బ్రీఫ్ కేసులో డబ్బు యిచ్చారు కదూ!"

"అవును."

"జగన్నాధం కారులో ఎక్కాక రఘుపతితో మాట్లాడుతూవుండగా వెనుకనుండి బ్రీఫ్ కేసు తీసింది నీవే కదూ!"

"నీ కలా తెలుసు?" కేశవులు కంగారుగా అనటం, కేశవులు భార్య ఏడవటం ప్రారంభించింది.

"మరేం భయంలేదు. నేను జైలునుండి పారిపోయి వచ్చేముందు అనుకుంటున్నారు."

"నా కేం తెలీదండి. ఆయనలా చేయమన్నారు చేశాను."

"ఎవరు చేయమన్నా శిక్షతప్పదు. నీకు శిక్ష పడకుండా వుండాలంటే వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి జరిగింది ఇన్‌స్పెక్టర్‌తో చెప్పు. అటు శిక్షయినా పడుతుంది. లేదా. ఈ రహస్యం బయట పడుతుందని రఘుపతి నిన్ను చంపేస్తాడు."

కేశవులు భార్య ఏడవటం ప్రారంభించింది. కేశవులు పోలీస్ స్టేషన్‌కు బయలుదేరాడు.

అదే అవకాశం అనుకొని రఘుపతి యింట్లో ప్రవేశించాడు చక్రధర్. ఎవ్వరూ లేకపోవటం వల్ల యింట్లో ప్రతి అంగుళం సోదాచేసి అవసరమయిన కాగితాలు తీసుకున్నాడు.

19

మాధవి కోర్టులో ప్రవేశించటం, జడ్జి రావటం ఒకే సారి జరిగాయి.

ప్రాసిక్యూషన్ అంతిమ ఉపన్యాసం ప్రారంభం కాబోతుండనగా, మాధవిలేచి "మిలార్డ్! ప్రాసిక్యూషన్ సాక్ష్యాలు కొన్ని నిరాధారమయినవి.ఆధారాలు, సాక్ష్యాలు ప్రాసిక్యూషన్‌లో ప్రవేశపెట్టలేకపోయారు. యీ విచారణలో అసలు జరిగిందేమిటి? ఎలా జరిగింది? ఎవరు చేశారు? ఎందుకు చేశారన్నది సవివరంగా వివరిస్తాను." అంది మాధవి.

"ప్రొసీడ్."

"బైరిక్వెస్టు. యీ కేసులో ముఖ్యమైన సాక్షి ధనలక్ష్మి వస్తుంది కాబట్టి, హంతకుడెవరో తెలుస్తుంది కాబట్టి ఏ ఒక్కరు బయటకు వెళ్ళటానికి వీలులేదు." అనటంలో జనంలో సంచలనం కలిగింది.

రఘుపతి దారులు వెతుక్కోటానికి సిద్ధపడ్డాడు.

"మొదటి డిఫెన్స్ సాక్షి తోటమాలి కేశవులు." అనటంతో, తోటమాలి కేశవులు బ్రీఫ్ కేసు ఎలా తస్కరించింది వివరించి చెప్పాడు.

రఘుపతికి ముచ్చెమటలు పోశాయి. ధనలక్ష్మికూడా కోర్టుకి రావచ్చు. కేశవులు పనిమీద వూరు వెళ్ళాడని భార్య చెప్పటం, తను నమ్మంగా కోర్టులోనికి రావటం, విష వలయంలో చిక్కు కున్నట్లయింది. చటుక్కున పారి పోబోయాడు, ఇన్‌స్పెక్టర్ చంద్రం పట్టుకున్నాడు.

కోర్టులో పెద్ద ఎత్తున సంచలనం జరిగింది.

"ఆర్డర్ ...ఆర్డర్" అన్నాడు జడ్జి.

"మిలార్డ్ అండ్ ది జంటిల్ మన్ ఆఫ్ ద జ్యూరి! ఇది చాలా విచిత్రమయిన కేసు. ఈ కేసులో పూర్వాపరాలు సాక్ష్యాధారాలతో సహా వున్నాయి. యిది క్రొత్తరకపు వ్యాపారం. ఎలాంటిది?

"బ్లాక్ మెయిల్ చేయటానికి సొసైటిలో అందరూ తప్పులు చేయరు. చేసినా అందరు అగంతకుల కళ్ళపడరు. రఘుపతి, యీ సమాజంలో పెద్దమనిషి.

పెద్దమనిషిగా చెలామణి అవుతున్న యీ వ్యక్తి ఏం వ్యాపారం చేస్తున్నాడు? తను దేవేంద్రనాథ్‌కి ప్రతినెల డబ్బు బాకీవున్నానని చెప్పటం, తను ఎన్నుకున్న వ్యక్తి అంటె ఏ జగన్నాథం గారిలాంటి వాడ్ని పిలిచి యాభై వేలు యివ్వటం, వెంటనేనో లేక అవకాశాన్నిబట్టి దారిలోనో ఆ డబ్బు కొట్టెయ్యటం చేస్తాడు.

మధ్యవర్తిగా వెళ్ళిన వ్యక్తి డబ్బు యివ్వగలిగితే సరి లేదా యాభై వేలు లాభంకాదా? సూట్ కేసు మార్పిడి లాంటిది చేసి ఆడబ్బు అందించి చక్రవర్తిద్వారా బ్లాక్ మెయిల్ చేయించటం అప్పుడు యాభై వేలు పెట్టుబడితో ఎంతయినా సంపాదించవచ్చు.అలాంటిదే జడ్జి జగన్నాథం గారి విషయంలో జరిగింది" క్షణం ఆగింది మాధవి.

అందరి కళ్ళు నిశితంగా చూస్తున్నాయి. 'మాధవి యింత తెలివిగలదా?' అన్న ప్రశ్న జగన్నాథంలో తలెత్తింది.

"మిలార్డ్ జడ్జి జగన్నాథం విషయంలో అదే జరిగింది. రఘుపతి తన బ్లడ్ ప్రెషర్ ఎక్కువయిందని దేవేంద్రనాథ్ కు డబ్బు కట్టమని జగన్నాథాన్ని కోరాడు. జగన్నాథం అంగీకరించి టాక్సి ఎక్కాక జగన్నాథంతో

రఘుపతి మాట్లాడుతూ వుండగా తోటమాలి కేశవులు వెనుకనుండి బ్రీఫ్ కేసు తీసివేశాడు.

ఆ తరువాత ఏం జరిగింది. డబ్బుకోసం అష్ట కష్టాల అనుభవంతో మద్రాసు బయలుదేరాడు జగన్నాధం. ధనలక్ష్మి, రఘుపతి పంపిన వ్యక్తి. ట్రెయిన్ లో ప్రయాణం చేసింది, జగన్నాధానికి డబ్బు అందించింది. యాభై వేలు దేవేంద్రనాథ్ కు ముట్టాయి. యిరవై వేలు జగన్నాధానికి మిగిలాయి.

అయితే రఘుపతి వూహించినంత లక్షాధికారి కాదు జగన్నాధం. బ్లాక్ మెయిల్ లో ఎక్కువ డబ్బు ముట్ట లేదు.

ఇకపోతే హత్యవిషయం. రఘుపతికి చక్రవర్తికి మాట మాట పేచి వచ్చింది. ఒకరికొకరు అంతు చూస్తామని అన్నారు. ఈ విషయంలో తోటమాలి కేశవులు సాక్ష్యం. ఆ వుద్దేశంతోనే హతుడయిన చక్రవర్తి, జడ్జి జగన్నాధం దగ్గర రివాల్వర్ తీసుకున్నాడు.

అయితే కథ అక్కడ అడ్డం తిరిగింది. వర్షానికి ముందు రఘుపతి టాక్సిలో చక్రవర్తి యింటికి వెళ్ళాడు. అందుకు సాక్షి సెంట్ పీటర్స్ చర్చి, ఎవాంజలిస్ట్ సాక్ష్యం. ఆ తరువాత రఘుపతి రివాల్వర్ తో చక్రవర్తిని కాల్చాడు ఆ తరువాత శవాన్ని బెడ్ రూం చేర్చి బెడ్ పై పడుకో బెట్టాడు.

ఎందుకు యిలా చేశాడు? వెరిసింపుల్ జడ్జి జగన్నాధం వస్తాడని రఘుపతికి తెలుసు. ముందుగదిలో ప్రవేశించిన వెంటనే శవాన్నిచూస్తే వెంటనే పారిపోతాడు కాబట్టి, జగన్నాధం ఆ యింట్లోకి వచ్చినట్లు సాక్ష్యం కావాలి.

అందుకే బెడ్ రూంలో శవాన్ని వుంచాడు.

ఇదేమి తెలియని జగన్నాథం ప్రవేశించాడు. హాలులో సోఫాలో వున్న రివాల్వర్ చూశాడు. అది తనదే కాబట్టి తీసి జేబులో వేసుకున్నాడు. రఘుపతి వూహ యిప్పుడు కరక్టయింది. ఒక్కొక్కగది చూసిన జగన్నాథం లోపల బెడ్ రూంలో వున్న చక్రవర్తి శవాన్ని చూశాడు.

ఆ శవం ఏ కారణంవల్ల చనిపోయింది జగన్నాథంకి తెలీదు. ఎందు వల్లంటే శవం గుండెలవరకు దుప్పటి కప్పి వుంది. చక్రవర్తి రివాల్వర్ షాట్ తో చనిపోయాడని వూహించలేదు. ఏది ఏమయినా తిరిగివచ్చాడు. అంతా తెలిసిన రఘుపతి కంట్రోల్ స్టేషన్ కి ఫోన్ చేశాడు. జగన్నాథంఅరష్టయ్యాడు. కాని జగన్నాథం హత్య చేయ లేదు.

ఈ కోర్టులో మరొక విషయం మనవి చేస్తున్నాను. జడ్జి జగన్నాథం వ్యక్తిత్వం గురించి, అనసూయ అనబడే స్త్రీ ఆయన మొదటి భార్య, ఆయన పెళ్ళి అయ్యాక ఒక బిడ్డ కలిగింది. ఆ బిడ్డనే మాలిని. మాలిని నా కూతురు కాదు. అనసూయ బిడ్డ.

యీ యిద్దరి పెళ్ళి పరమేశానికి యిష్టం లేదు. కారణం అతని మిత్రుడికి తన చెల్లెల్ని యివ్వాలనే వుద్దేశం. పరమేశం వేరే కారణంవల్ల జైలుకు వెళ్లాడు. పరమేశం మిత్రుడు వైకుంఠం అనసూయపై పగవూనాడు. ఒక రాత్రి జడ్జి జగన్నాథం లేని సమయంలో గూండాలవల్ల అనసూయను తీసుకుపోయాడు. అంతే కాదు ఆమెను వేశ్యగా అమ్మివేశాడు.

పంజరంలో పక్షిలా, విష వలయంలో చిక్కుకు పోయిన అనసూయ ఏడాది క్రితంవరకు తిరిగి రాలేక

పోయింది. ఏడాది క్రితం వచ్చి భర్తను చూసింది. తన స్థానంలో మాధవి వుంది. తను పతితకాబట్టి మాధవితోనే బ్రతకమంది.

అయితే జగన్నాధం ఆమెపై వున్న మమకారం చంపుకోలేక పోయాడు. ఇక్కడొక రహస్యం చెప్పాలి. తిరిగివచ్చిన అనసూయ తన భర్తకొరకేగాక, తన తమ్ముడు కొరకు వెతికింది, అతనే ఇన్‌స్పెక్టర్ చంద్రం.

మిలార్డ్. యీ కడపటి కథ యిక్కడ చెప్పటానికి కారణం జగన్నాధం బహిరంగంగా నిందితుడేగాక, వ్యక్తిత్వం లేని మనిషిగా రూపొందించబడ్డాడు. కాని అది పరిస్థితుల ప్రాబల్యమే అని చెపుతున్నాను. యీ కేసుకు సంబంధించిన సాక్ష్యాలు డిటెక్టివ్ చక్రధర్ వివరిస్తారు." అంది మాధవి, తన కథనం ముగిస్తూ. మాలిని నిశ్చేష్టురాలైంది.

కోర్టు యావత్తు గుసగుసలు ప్రారంభమయ్యాయి.

చక్రధర్ వివరాలను బట్టి రఘుపతి అంగీకరించిన విధానాన్ని బట్టి, జడ్జి జగన్నాధం నిర్దోషి అయ్యాడు.

తర్వాత మాలినికి, చంద్రానికి వైభవంగా పెళ్ళి జరిగింది.

పెళ్ళికి ప్రముఖులంతా వచ్చారు. అందరూ మాధవి కోర్టులో చూపిన ప్రతిభను కొనియాడారు. అంత మేధావి అయిన భార్య లభించినందుకు తనెంత అదృష్టవంతుడో అని పొంగిపోయాడు జడ్జి జగన్నాధం.

—: ఐ పో యిం ది :—